

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 14 | మే | 2025 | పేజీలు : 18




మైమరిపించే ఓరుగల్లు అందాలు

ఓరుగల్లు అందాలు తిలకించేందుకు ప్రపంచ సుందరీమణులు రాక

నేడు వరంగల్, ములుగు జిల్లాలో ప్రపంచ సుందరీమణుల పర్యటన

కలెక్టర్లు, సిపి ఆధ్వర్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు

వేయి కళ్ల తోఎదురు చూస్తున్న ప్రజలు

విశ్వవ్యాప్తం కానున్న వరంగల్ జిల్లా ఖ్యాతి

## నేడు ఓరుగల్లుకు రానున్న

# ప్రపంచ సుందరీమణులు

సూర్య ఉమ్మడి బ్యూరో వరంగల్, మే 13, మేజర్ న్యూస్: మైమరిపించే ఓరుగల్లు అందాలు తిలకించేందుకు నేడు (బుధవారం) ప్రపంచ సుందరి మణులు ఓరుగల్లుకు రానున్నారు. నేడు వరంగల్ ,ములుగు జిల్లాలో ప్రపంచ సుందరీమణుల పర్యటన నేపథ్యంలో కలెక్టర్ల ఆధ్వర్యంలో పకడ్బందీగా ఏర్పాటు చేశారు. ఓరుగల్లు అందాలు తిలకించేందుకు ప్రపంచ సుందరీమణులు రానుండడంతో వరంగల్ ఖ్యాతి విశ్వవ్యాప్తం మిగతా 8లో..

అద్భుతమైన ఆలయాన్ని సందర్శించనున్న

## విశ్వసుందరీమణులు

మిస్ వరల్డ్ బృందం పర్యటనతో రామప్ప ఆలయానికి ప్రపంచవ్యాప్త దేశాల్లో ప్రత్యేక గుర్తింపు

యునెస్కో గుర్తింపు తోనే అంతర్జాతీయ ఖ్యాతి

సుందరీమణుల రాక కోసం సర్వాంగ సుందరంగా రామప్ప ఆలయం



2లో

## పోలీసుల నిఘా నీడలో ప్రపంచ సుందరీమణుల పర్యటన

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



7లో..



ప్రజలందరి సంక్షేమమే

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకు వస్తున్నాం

ఈనెల 18న సీఎం చేతుల మీదుగా ఇందిరా సౌర గిర జల వికాసం పథకాన్ని ప్రారంభించబోతున్నాం

బయ్యారం పెద్ద చెరువును అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

2లో

## సరస్వతి పుష్కరాల్లో ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ సేవలు

అత్యవసర పరిస్థితుల్లో రాత్రింబవళ్లు సేవలందిస్తాం

రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద కుమార్

3లో



## గొంతులో మాంసం బొక్క ఇరుక్కుని వ్యక్తి మృతి

- మరిపెడ మండలం కొత్త తండాలో ఘటన




2లో

# ప్రజలందరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### 22 వేల 500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

### బయ్యారం మండలంలో లక్ష్మీనరసింహపురంలో 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన

బయ్యారం, మేజర్. న్యూస్. సూర్య, మే 13: ప్రజలందరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం మండలం లక్ష్మీనరసింహపురంలో 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ కు మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేసిన అనంతరం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన లక్ష్మి నర్సింహపురం,గంధంపల్లి ప్రజా బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథ కాలు తీసుకు వస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్టు తెలిపారు.గిరిజన నియోజకవర్గాల్లో అదనం గా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరిం చారు.అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించదని అన్నారు.గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు.ఈ నెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు.గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రతి పథకం ప్రజల మంచి కోసం తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం అని ప్రజలు గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు.ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు. మన రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం, గిరిజన నియోజకవర్గాల్లో ఘనంగా



ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అన్నారు.ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నాం. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. 13వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు అందిస్తూ వారి తరపున 12,500 కోట్ల రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను మేము రాగానే ఆరు నెలల్లో పూర్తి అయ్యేవి, మూడు సంవత్సరాల్లో పూర్తి అయ్యేవి గుర్తించి నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసే పనిలో పడ్డాం అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు.బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధికి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. గంధంపల్లిలోని ఇందిరమ్మ విగ్రహాన్ని



ఆవిష్కరించి ప్రజలకు అంకితం చేశారు. గంధం పల్లి ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చే అవకాశాలను పరిశీలించి అభివృద్ధి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో కానీ మండలంలో కానీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఒక దరఖాస్తు ఇస్తే దాని పరిష్కరించేందుకు ముందు ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, వైరా ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, విద్యుత్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి, సూపరింటెండెంట్ ఇంజనీర్ నరేష్ ,ఆర్డీవో కృష్ణవేణి,మూల మధూకర్ రెడ్డి, భూక్యా ప్రవీణ్ నాయక్,తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,తమ్మిశెట్టి వెంకటపతి,తిరుమల చంద్రారెడ్డి,గుంజ వీరస్వామి, చెరుకుపల్లి నర్సయ్య,అన్ని విభాగాల జిల్లా అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## గొంతులో మాంసం బొక్క ఇరుక్కుని వ్యక్తి మృతి

### మరిపెడ మండలం కొత్త తండాలో ఘటన

మరిపెడ,మే 13,మేజర్ న్యూస్(సూర్య):బంధువుల ఇంటికి పండుగకు వచ్చి గొంతులో మాంసం బొక్క గుచ్చుకుని వృద్ధుడు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తతండాలో మంగళవారం జరిగింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం బండ తండాకు చెందిన జాటోతు లక్ష్మన్ (70) మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త తండాలోని తన బంధువుల ఇంటికి పండుగకు వచ్చాడు.ఈ క్రమంలోనే మధ్యాహ్న భోజనం చేస్తున్న క్రమంలో మాంసం బొక్క గొంతులో ఇరుక్కుని అస్వస్థతకు గురైయ్యాడు.వెంటనే బంధువులు హుటాహుటిన లక్ష్మన్ ను మరిపెడ మండల కేంద్రంలోని ఓ ప్రథమ చికిత్స కేంద్రానికి తీసుకువచ్చారు. అక్కడ ప్రథమ చికిత్స ప్రారంభించిన సదరు ఆర్ఎంపీ పరిస్థితి విషమించిందని,పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిందిగా సూచించారు.వెంటనే బంధువులు ప్రయివేటు వాహనంలో ఎక్కించుకుని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు.లక్ష్మన్ ను పరీక్షించిన పీహెచ్ సీ వైద్యాధికారి డా.రవి అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించారని బంధువులు తెలిపారు.సంతోషంగా పండుగకు వచ్చి మృత్యువాత పడటంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

## అద్భుతమైన ఆలయాన్ని సందర్శించనున్న విశ్వసుందరిమణులు

ములుగు, సూర్యప్రతినిధి మే 13 (మేజర్ న్యూస్) : ములుగు జిల్లాలోని రామప్ప ఆలయం యునెస్కో గుర్తింపుతో అంతర్జాతీయ ఖ్యాతిని పొందింది. కాగా హైదరాబాదులో మిస్ వరల్ కార్యక్రమం నేపథ్యంలో విశ్వసుందరిమణులు రామప్ప పర్యటన చేస్తున్న సంగతి పాఠకులకు తెలిసిందే. అయితే మిస్ వరల్ బృందం పర్యటన నేపథ్యంలో రామప్ప ఆలయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా అధికార యంత్రం అందుకు తగ్గట్టుగానే ఏర్పాట్లు చేస్తుంది. ఈనెల 14న సాయంత్రం 4:30 గంటలకు 35 మంది విశ్వ సుందరిల బృందం రామప్ప ఆలయానికి చేరుకుని ఆలయ నేపధ్యాన్ని పరిశీలించి సందర్శించడంతోపాటు అక్కడ ఏర్పాటు చేసే పలు





సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తారు. ఇందుకోసం అధికార యంత్రం పలు ఏర్పాట్లు చేయడంతో పాటు సాధారణ భక్తులను ఆ సమయంలో ఆలయంలోకి అనుమతించకుండా నిషేధ ఆజ్ఞలు విధించారు. అయితే సుమారు వెయ్యి మందితో పోలీసు బందోబస్తులను ఏర్పాటు చేయడంతో పాటు ఐదు కిలోమీటర్ల పరిధిలో డ్రోన్ కెమెరాలను గగన తలంలో నిషేధిస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. కాగా అద్భుతమైన ఆలయానికి ప్రపంచ అందగత్తెలు తరలి రావడంతో రామప్ప ఆలయ కీర్తి ప్రతిష్టలు మరింతగా ఖ్యాతి దక్కనుంది.



# అర్హతలు ఉన్న వారికే పదవులు

### సంస్థాగత సన్నాహక సమావేశంలో

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి మే13 మేజర్ న్యూస్: పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభి స్తుందని, పైరవీలతో పదవులు రావని, అర్హతలు ఉన్న వారికే పదవులు వస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపా లపల్లి మండల అధ్యక్షుడు రామచంద్రయ్య అధ్యక్షతన జరిగిన సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సంస్థాగత ఎన్నికల జిల్లా పరిశీలకులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మాసంపెల్లి లింగాజి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ. క్షేత్ర స్థాయి నుండి పార్టీ నిర్మాణంలో సామాజిక న్యాయం పాటించడం ద్వారా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలు ద్దామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షీ నటరాజన్ అన్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేశారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణే.. కాంగ్రెస్ సిద్ధాంతమని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ ప్రక్షాళనలో పీసీసీ పరిశీలకుల బాధ్యత అత్యంత కీలకమైందన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో చిత్తశుద్ధితో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయని, కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ పదవులు రాబోతున్నట్లు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భజన పోటీల్లో పులిగిల్లకు మొదటి బహుమతి




గణపురం రూరల్ మే 13 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ రామాలయం లోసోమవారం సాయంత్రం నిర్వహించిన భజన పోటీల్లో పులిగిల్ల భజన మండల కి మొదటి స్థానం దక్కింది. భజన కళాకారుల సంఘం అధ్యక్షులు జెట్టి కనకరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా ఈ పోటీల్లో, పులిగిల్లకు, ప్రథమ, గొర్లవేడు ద్వితీయ, తృతీయ జడల్ పేట, కు నాలుగవ బహుమతి, మెట్ పల్లి(మహిళా భజన బృందం 5 కొత్త పల్లి, ఆరు అంబటి పల్లి, ఏడు రేగొండ, 8 నైన్ పాక, 9, సుల్తాన్ పూర్, స్థానాల్లో భజన బృందలు నిలిచాయి, ఈ కార్యక్రమం లో రామాలయ కమిటీ చేర్మెన్, హనుమంత రావు, శివాలయ చేర్మెన్, రాందాస్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ కావటి రజిత రవీందర్ తీగల, శ్రీకాంత్, భైరగాని తిరుపతి,దాసరి సంపత్, హిమాం,గుండారపు సాయి తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల్లో ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్ సేవలు

### అత్యవసర పరిస్థితుల్లో రాత్రింబవళ్లు సేవలందిస్తాం

### రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద కుమార్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం మే 13 మేజర్ న్యూస్: జిల్లాలోని కాలేశ్వరంలో ఈనెల 15 నుండి 26 వరకు నిర్వహించే. సరస్వతి పుష్కరాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సేవలు వినియోగించుకోనున్నట్లు రాష్ట్ర విపత్తుల



నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద కుమార్ తెలిపారు. మంగళవారం కాళేశ్వరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, భక్తులు పుష్కర స్నానాలు చేసే నది త్రివేణి సంగమం, గోదావరి ఘాట్, దేవాలయం, బందోబస్తు ప్రణాళిక తదితర రక్షణ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల సందర్భంగా భక్తులకు అత్యుత్తమ భద్రత, అత్యవసర సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 25వ తేదీ వరకు కాళేశ్వరంలో జాతీయ, రాష్ట్ర విపత్తులు దళ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్డీఆర్ ఎఫ్ ఒక టీమ్ లో 34 మంది, ఎస్డీ ఆర్ ఎఫ్ రెండు టీములో 66 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తారని తెలిపారు. సరస్వతి పుష్కరాల సమయంలో ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి తక్షణమే సేవలు అందించేందుకు జాతీయ విప



త్తుల స్పందనా దళాలు అందుబాటులో ఉంటాయన్నారు.సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రద్దీ నియంత్రణకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు భద్రతా నిబంధనలను పాటిస్తూ, అధికారుల సూచనల ప్రకారం పుష్కర స్నానాలు చేయాలని ఆయన సూచించారు. భక్తులు ప్రమాద హెచ్చరికల సూచికలు దాటి నదిలోకి వెళ్లకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని అన్నారు. పారిశుద్ధ్య. కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ, జిల్లా అగ్నిమాపక అధికారి కెవి సతీశ్ కుమార్, తెలంగాణ రీజన్ ఎన్డీ ఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెండ్ దామోదర్ సింగ్, కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి దేవస్థానం ఈఓ మహేష్ పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డిపల్లి లో హనుమాన్ భక్తుల నగర సంకీర్తన

### శ్రీరామ నామస్మరణతో మారుమోగిన గ్రామ పురవీధులు

వెంకటాపూర్(రామప్ప) మే 13 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామం లో హనుమాన్ భక్తులు మంగళవారం సాయంత్రం గురుస్వాములు పులి కోటయ్య, బేతి సతీష్ యాదవ్ ల ఆధ్వర్యంలో నగర సంకీర్తన చేశారు. ఈ సందర్బంగా హనుమాన్ భక్తులు ఆంజనేయస్వామి చిత్ర పటం తో తిరుగుతూ హనుమాన్ పాటలతో పాటు భజనలు, కోలాటం చేస్తూ గ్రామం లోని పురవిధుల్లో తిరిగారు. కాగా, ఈ నగర సంకీర్తన తో ఎల్లారెడ్డిపల్లి గ్రామం లోని పురవీధులన్నీ రామనామ స్మరణతో మారుమో





గాయి. గ్రామస్తులు సైతం ఈ నగర సంకీర్తన కార్యక్రమంలో పాల్గొని ఆంజనేయస్వామి ఆశీర్వచనాలను పొందడంతోపాటు స్వామి వారి తీర్థప్రసాలను స్వీకరించారు.అనంతరం హనుమాన్ భక్తులు ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నగర సంకీర్తన కార్యక్రమంలో హనుమాన్ భక్తులు మెంతుల వంశీ, బైకని కుమార్, కొలనుపాక శివుడు, బేతి సదానందం, వీరబోయిన మధు, సాంబయ్య, అశోక్,సోమిడి రవి, రాజు,బొల్లవేన నరేష్, భాషవేన అశోక్, బండి రంజిత్,బేతి కమలాకర్, శ్యాం, బన్నీ, సంపత్, వినయ్, రమ్మీ, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన పాలకు కేరాఫ్ అడ్రస్ ముల్కనూర్

### ముల్కనూర్ మహిళా డెయిరీ స్ఫూర్తిదాయకం

### దామెరలో మహిళా డెయిరీ ఏర్పాటు

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



భీమదేవరపల్లి, మే 13(మేజర్ న్యూస్ సూర్య): స్వచ్ఛమైన పాలకు కేరాఫ్ అడ్రస్ ముల్కనూర్ మహిళా స్వకృషి డెయిరీ అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సొసైటీలో పరకాల నియోజకవర్గం లోని మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య,



డా. సత్య శారద హాజరయ్యారు. ఈ సందర్భంగా ముల్కనూర్ సొసైటీ ద్వారా పాడి రంగంలో మహిళలు ఏ విధంగా ఆర్థికాభివృద్ధిని సాధిస్తున్నారనే వివరాలను ఎమ్మెల్యే, కలెక్టర్లు, అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, డెయిరీ జీఎం భాస్కర్ రెడ్డి లను అడిగి తెలుసుకున్నారు. మహిళా రైతులకు డెయిరీ ద్వారా అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను వారికి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. పరకాల నియోజకవర్గం లోని దామెరలో మహిళల పురోగాభివృద్ధి కోసం 6 మండలాల మహిళ రైతులతో డెయిరీ ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకుగాను 53 కో ఆపరేటివ్ సంఘాలను రిజిస్ట్రేషన్ చేయించినట్లు పేర్కొన్నారు. డెయిరీ ఏర్పాటు నేపథ్యంలో అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన ముల్కనూర్ డెయిరీ ని సందర్శించినట్లు చెప్పారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పాడి పశువుల సర్వే, పాల దిగుబడుల సర్వే పూర్తయినట్లు తెలిపారు. డెయిరీ ఏర్పాటు తో మహిళల ఉపాధి కల్పన సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం డెయిరీ లో పాల ఉత్పత్తుల విధానాన్ని పరిశీలించారు. ఇందులో హనుమకొండ, వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మీన శ్రీను, కౌసల్యాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# డీసిల్టింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### పోచమ్మ జంక్షన్ ను సుందరంగా

### తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశం

వరంగల్ టౌన్, మే 13, మేజర్ న్యూస్ సూర్య: డీసిల్టింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.మంగళ వారం బల్దియా పరిధి లోని 14 ,22 డివిజన్ పరిధి లో మేయర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి శానిటేషన్ డీసిల్టింగ్ పనుల పురోగతిని పరిశీలించి సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా పోచమ్మ జంక్షన్ లో పర్యటించిన మేయర్ అధికారులకు సూచనలు చేస్తూ జంక్షన్ ను సుందరం గా తీర్చి దిద్దాలని అన్నారు. దేశాయి పేట డౌన్ ప్రాంతం లో పర్యటించి నీటి లీకేజీ నీ పరిశీలించిన మేయర్ ఇంజనీరింగ్ అధికారులకు సూచన లు చేస్తూ ఈ ప్రాంతం లో లీకేజీ లు లేకుండా శాశ్వత పరిష్కారం చేయాలని ఆదేశించారు. కొబ్బరి బొండాలు విక్రయదారుడు తో మాట్లాడే క్రమంలో వినియోగించిన బోండాలను అక్కడే వేయడాన్ని గమనించి బొండాలు కో కో పిట్ యూనిట్ కు తరలించేలా చూడాలని ఏం హెచ్ ఓ ను ఆదేశించారు. డ్రైన్ ల మీద డబ్బాలు ఉన్నాయని వెంటనే వాటిని తొలగించి సిల్ట్ తొలగించాలని అన్నారు. కోట చెరువు యూ టి వద్ద కొనసాగుతున్న






డీసిల్టింగ్ పనులను పరిశీలించి వేగవంతం గా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో కార్పొరేటర్ లు కావేటి కవిత, బస్వరాజు కుమార స్వామి, ఏం హెచ్ ఓ డా.రాజేష్ ,ఏ సి పి శ్రీనివాస్ రెడ్డి, డి ఈ లు రంగారావు కృష్ణ మూర్తి, టి పి ఎస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు అర్థం అయ్యే ల భోదన ఉండాలి

### ఆధునిక పద్ధతులను పాటించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మే 13 ,మేజర్ న్యూస్ సూర్య: రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచి గుణాత్మక విద్య అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం నుండి ఐదు రోజులపాటు స్థానిక క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా స్థాయి టీచర్స్ వృత్యంతర శిక్షణ ప్రారంభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథి గా హాజరై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠ్యాంశాల బోధన లో విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు ఈ శిక్షణ ఎంత గానో దోహద పడుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఇక్కడ తీసుకున్న శిక్షణ మెలుకువలను పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు.

సిలబస్ పూర్తి చేయడమే కాదు,విద్యార్థులకు ఎంత మేరకు అర్థం అయ్యిందో కూడా ఉపాధ్యాయులు చూడాలన్నారు.ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ప్రతి వృత్తిలో మెలకువలు సాధించడానికి తప్పనిసరి అని, అలాంటి శిక్షణలు ఉపాధ్యాయులు సద్వినియోగ పరుచుకోని విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్ ని అందించాలన్నారు పుసక్త పరిజ్ఞానం తో పాటు అదునాతన టెక్నాలజీ కి తగ్గట్టు విద్యార్థుల మేధా శక్తిని పెంపొందించా లన్నారు . జిల్లాలో ప్రతి మండలం నుంచి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు, ఎస్ఏ. గణితం, ఎస్ఏ ఆంగ్లం ఎస్ఏ సాంఘిక శాస్త్రం విషయాల నుండి ఉపాధ్యాయులు ఈ శిక్షణ కు హాజరయ్యారు. కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఏఎంవో బి శ్రీనివాస్, కోర్స్ ఇంచార్జ్ లు మల్లికార్జున్, యాదగిరి, ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.







# యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

### ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్

బయ్యారం, మే 13, మేజర్ న్యూస్ సూర్య: యువత వారి భవిష్యత్తు మరియు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల పై ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ చేపట్టనున్న కార్యక్రమం అభినందనీయమని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం బయ్యారం మండలం లక్ష్మీ నరసింహపురం గ్రామం లో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానుకోట జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న మాదకద్రవ్యాలు, గుట్కా వ్యతిరేక కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ,జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ తో కలిసి ఆవిష్కరించి జిల్లా వ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలై భౌతికంగా మానసికంగా క్షీణించి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇది ఒక సామాజిక సమస్యగా దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మరియు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బానిసత్వంతో నేర ప్రవృత్తి పెరిగిపోవడంతో పాటు, చదువు ఉద్యోగం లాంటి లక్ష్యాలకు దూరమవుతున్నారని, మాదకద్రవ్యాల నిలువ, సరఫరా, రవాణా ప్రక్రియలో ఎవరైతే భాగస్వాములు అవుతారో వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు మత్తుపదార్థాల వ్యతిరేక సదస్సుల నిర్వహణలో ప్రభుత్వ సహకారం తప్పనిసరిగా ఉంటుందని మన జిల్లాను డ్రగ్స్ మరియు గుట్కారహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు. కార్యక్రమంలో మానుకోట శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, జిల్లా వ్యాప్త కార్యక్రమ రూపకర్త డాక్టర్ పరికిపండ్ల అశోక్, డిఎస్పి తిరుపతిరావు, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ , ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ తదితరులు పాల్గొన్నారు.



### బాధిత కుటుంబాలకు ఝాన్సీ రెడ్డి పరామర్శ



రాయపర్తి, మే 13 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని పలు కారణాల వలన మృతి చెందిన మృతుల కుటుంబాలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హను మాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పరంమర్శించి ఓదార్చారు. మండలంలోని ఏకే తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మోదు మూల్యా,కొండూరు గ్రామానికి చెందిన పోల యాదమ్మ ,కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ యాదగిరి,జేతూరం తండా గ్రామ పంచాయతీ పరిధిలోని రావుల తండాకు చెందిన నేతావత్ తార్ సింగ్,మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమురయ్య నాన్న ఉప్పలయ్య లు ఇటీవల వివిధ కారణాలతో మరణించగా బాధిత కుటుంబాలను ఝాన్సి రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు.అనంతరం బురహాన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలగాని సోమయ్య ఆనారోగ్యంతో బాధపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్,మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,రెంటాల గోవర్ధన్ రెడ్డి,పెండ్లి మహేందర్ రెడ్డి, ఈరెడ్డి నర్సింహ రెడ్డి,మునావత్ సోమ్లా నాయక్, మాందాటి సుదర్శన్ రెడ్డి,జీనుగు రత్నాకర్ రెడ్డి,బద్రు నాయక్,తదితరులు పాల్గొన్నారు.




## సిబిల్ స్కోర్ నిబంధన లేకుండా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలి

### సీపీఐ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్ కుమార్

భూపాలపల్లి రూరల్ మే 13 మేజర్ న్యూస్ సూర్య : సిబిల్ స్కోర్ నిబంధన లేకుండా రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్ కుమార్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక రావి నారాయణ రెడ్డి భవన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పట్టణ నాయకులు మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సీపీఐ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం కింద రుణాలు ఇచ్చి స్వంతంగా ఉపాధి పొందడం కొరకు 50 వేల నుండి 4 లక్షల రూపాయల వరకు ఇస్తామని చెప్పిందని అన్నారు. దీంతో ఎంతో ఆశగా నిరుద్యోగ యువత చాలా మంది పథకానికి దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. కాని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సిబిల్ స్కోర్ ఉన్నవాళ్లకు మాత్రమే రుణాలు ఇస్తామని చెప్పడం చాలా సిగ్గుచేటని అన్నారు. రోజు వారి కూలి పనులు చేసుకునే వారికి సిబిల్ స్కోర్ ఏవిధంగా ఉంటుందని ప్రశ్నించారు. గతంలో ఎటువంటి రుణాలు పొందని నిజమైన లబ్ధిదారులకు నష్టం జరిగే అవకాశం ఉందని వెంటనే ప్రభుత్వం సిబిల్ స్కోర్ నిబంధనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సిబిల్ స్కోరుతో సంబంధం లేకుండా ప్రభుత్వం రుణాలు మంజూరు చేయాలని కోరారు. లేనియెడల సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు క్యాతరాజు సతీష్, వేముల శ్రీకాంత్, యాకుబ్ పాషా, పీక రవికాంత్, మేడి శ్రీకాంత్, ఒంటేరు రాజేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాలకు భారీగా తరలి వెళ్లాలి

### విశ్వహిందూ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రామకృష్ణ గౌడ్



టేకుమట్ల మే 13 మేజర్ న్యూస్ సూర్య : ఈనెల 15 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు దక్షిణ కాశీగా పిలువబడే భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాలేశ్వరం లోనీ త్రివేణి సంగ మం లో జరిగే సరస్వతి పుష్కరాలకు టేకుమట్ల మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో తరలివెళ్లి పుణ్య స్థానాలు ఆచరించాలని విశ్వహిందూ పరిషత్ టేకుమట్ల మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రామకృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన టేకుమట్ల మండలం కేంద్రంలో మాట్లాడుతూ, స్వస్తిశ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం వైశాఖమాసం తేదీ 15.05.2025 గురువారం రోజున ఉదయం 5:45 నిమిషాలకు సరస్వతీ పుష్కరాలు ప్రారంభం అవుతున్నాయి అని, 26. మే 2025 వరకు పుష్కర స్నానాలు ఆచరించవచ్చు ఆయన అన్నారు. సరస్వతీ పుష్కరాలు 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చేటువంటి పుష్కరాలు. త్రివేణి సంగమంగా పిలవబడే. గోదావరి. ప్రాణహిత. సరస్వతి అంతర్వాహిని త్రివేణి సంగమం. ఈ సరస్వతీ పుష్కరాలలో సరిగంగా స్నానాలు. చేసి సనాతన ధర్మాలను పాటించే విధంగా పితృదేవతా తర్పణాలు. నదీ పూజలు. ప్రాయశ్చితాలు. పిండ ప్రదానాలు. చేయవచ్చును. అదేవిధంగా పుణ్యా స్నానాలు ఆచరించి కాలేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించి స్వామివారి అనుగ్రహం పొందాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మొట్టమొదటిసారిగా నిర్వహించేది ఈ సరస్వతీ పుష్కరాలు అని, ఇట్టి మహత్తరమైన పుణ్యస్నాలను మండల ప్రజలందరూ ఆచరించాలని విశ్వహిందూ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రామకృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



వెంకటాపూర్(రామప్ప) మే 13 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. విపిన్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెంకటాపురం లో జరుగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సందర్శించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉపయోగించుకోవాలని తెలుపుతూ , ఆరోగ్య మహిళా కార్యక్రమానికి థైరాయిడ్ , బ్రెస్ట్ స్వెల్లింగ్, రక్తహీనత, తెల్లబట్ట మరియు ఈ -రెగ్యులర్ బహిష్టు కేసులు వచ్చాయని, వారందరికీ చికిత్సను అందించడం జరిగిందని తెలిపారు.(2) బ్రెస్ట్ స్వెల్లింగ్ కేసులను జిల్లా ఆసుపత్రి ములుగు కు రెఫర్ చేశామని, ఆరోగ్య మహిళా కార్యక్రమానికి నెలకు దాదాపుగా 400 మంది మహిళలు వైద్య సేవలపై వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని తెలిపారు. థైరాయిడ్, రక్తహీనతలు, తెల్లబట్ట, ఈ- రెగ్యులర్ బహిష్టు కేసుల లైన్ లిస్ట్ తయారు చేసుకుని, గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు రెగ్యులర్గా ఫాలో-అప్ చేసి మందులు వాడేటట్లు చూడాలని ,వైద్య సిబ్బందికి తెలిపారు. గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు మహిళా సంఘాల మీటింగ్, విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే కు వచ్చే గర్భిణీ స్త్రీలకు, పాలు ఇచ్చే తల్లులకు ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించాలని, అన్ని రకాల మహిళా సమస్యల కు చికిత్సలు అందిస్తారని, అవగాహన కల్పించాలని వివరించారు. అటు తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వార్డు ను సందర్శించి రక్తహీనతకు చికిత్సను పొందుతున్న మహిళా ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యం మరియు పోషకాహార జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్. శ్రీకాంత్ ,మహిళా ఆరోగ్య అధికారి డాక్టర్. రిషిత, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు ఫార్మసీ ఆఫీసర్. రాజమణి, ఆరోగ్య కార్యకర్త స్వర్ణలత మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలి

**అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి**

**ప్రభుత్వ భూమిలో దళితులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి**

**అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి తలొగ్గి తే ఆందోళన ఉధృతం చేస్తాం**

**గణపురం తాసిల్దార్ కార్యాలయం ముందు దళిత కుటుంబాల నిరసన**




గణపురం రూరల్ మే 13 మేజర్ న్యూస్ సూర్య:చెల్పూర్ పెద్దాపూర్ మెయిన్ రోడ్డును ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని రక్షించి దళిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని మంగళవారం ఘనపురం తాసిల్దార్ కార్యాలయం ముందు దళిత కుటుంబాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సంబంధిత భూమి కబ్జాపై కలెక్టర్ తహసీల్దార్ లకు ఫిర్యాదు చేయగా సోమవారం రెవిన్యూ అధికారులు ఆ భూమిలో నిర్మాణాలను తొలగించే క్రమంలో కొందరు అధికార పార్టీ నాయకులు అడ్డుకున్నారని అందువల్లే అధికారులు వెనుకడుగు వేశారని నిరసన వ్యక్తం చేశారు. అక్రమంగా నిర్మాణం చేపట్టిన ఇండ్లను తొలగించే క్రమంలో ఎవరు అడ్డుపడ్డారు ఎందుకు నిలిపివేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.గత నెల 21 న కలెక్టర్ ఆర్డిఓ ఎమ్మార్వో ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి కి, ఫిర్యాదు చేశామని ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రభుత్వ భూమిలో కొంతమంది అధికార పార్టీ నాయకుల అండదండలతో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తూ నిరుపేదలైన దళిత కుటుంబాల పొట్టన కొడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని





ప్రభుత్వ భూములను కాపాడి నిరుపేద ప్రజలకు పంచాలని, చెల్పూర్ దళిత కుటుంబాలు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన వినతి పత్రాన్ని పక్కదారి పట్టించిన కొంతమంది అధికారులు ప్రభుత్వం భూమిని కాపాడవలసిన వారే చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని దళిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో అధికారులకు కూడా వాటా ఉందా అని ప్రశ్నించారు. మా తాతలు తండ్రుల నుండి మాధవరావు పల్లి సమీపంలోని భూమిలో గతం నుండి సాగు చేసుకునే వారమని సంవత్సరం క్రితం 140 కుటుంబాలు మాధవరావుపల్లి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే రెవెన్యూ గ్రామపంచాయతీ అధికారులు వచ్చి తొలగించారని కానీ చెల్పూర్ పెద్దాపూర్ మెయిన్ రోడ్డును ఆనుకొని ఉన్న భూమిని కొంతమంది అధికార పార్టీ నాయకులు అధికారులు కుమ్మక్కై ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే పట్టించుకునే నాధుడే లేరా అని, దళిత కుటుంబాలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి దళిత కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వ భూమిలో నిర్మాణాలను వెంటనే తొలగించి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని లేనట్లయితే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు.

## అంగరంగ వైభవంగా మొదలుకానున్న

# కోరగుట్ట జాతర

### మామిడి తోరణాలతో ప్రారంభమైన జాతర

### ఆలయ కమిటీ చైర్మన్ మద్దినేని ఐలయ్య

నెల్లికుదురు మే 13 మేజర్ న్యూస్(సూర్య) అత్యంత వైభవపేతంగా ప్రతి ఏడాది కోరగుట్టపై లక్ష్మీనరసింహస్వామి జాతరఘనంగా నిర్వహించడం జరుగుతుందనిఆలయ కమిటీ చైర్మన్ మద్దినేని ఐలయ్య అన్నారు.మంగళవారం మండలంలోనినరసింహుల గూడెంగ్రామంలోని కోరగుట్టపై కొలువై ఉన్న లక్ష్మీనరసింహస్వామి జాతరపనులనుఆలయ కమిటీ చైర్మన్ ఐలయ్య, గ్రామ పెద్ద బండి గుట్టయ్య ఆధ్వర్యంలోఆలయ ప్రధాన అర్చకులు శఠగోపం లక్ష్మి నరసింహ చార్యుల వేద మంత్రాలతో మామిడి తోరణాలుకట్టి జాతరను ప్రారంభించారు. అనంతరంఐలయ్య మాట్లాడుతూలక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగాఉందని,ప్రతి ఏడాది లాగానేఈ ఏడాది





కూడాఅత్యంత వైభవోపేతంగామూడు రోజులుస్వామి వారి జాతర కొనసాగుతుందని అన్నారు.13వ తేదీనతోరణ మహోత్సవం,14వ తేదీన స్వామి వారి కళ్యాణం అన్నదాన కార్యక్రమం,15వ తేదీన అర్చనలు, బండ్లు తిరుగుట,తిరుగు ఉత్సవాలు ప్రసాదాల వితరణజరుగుతుందని అన్నారు. స్వామివారి కల్యాణానికి ముఖ్యఅతిథిగామహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్,డిసిసి జిల్లా అధ్యక్షులుజెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి హాజరు కానున్నారని అన్నారు.మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో స్వామివారి కల్యాణానికిహాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మణిదీప్, వైస్ చైర్మన్ వద్ది నాగరాజు,కమిటీ సభ్యులుసామకూరి నరేష్, వనగండ్ల సుధాకర్,బానోతు సుధాకర్,పొన్నం మహేష్, చలమల్ల వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు




## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా


# ప్రభుత్వ పాఠశాలలు

### బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న

### మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్

పరకాల మే 13 మేజర్ న్యూస్ సూర్య: పరకాల పురపాలక సంఘం 14 వ వార్డు పరిధి లో గల ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సరిత పాల్గొని బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 14వ వార్డు పరిధిలో గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలలో మీ విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరుతూ అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలకు పెద్దపీట వేస్తూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యాబోధన అందిస్తున్నదని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలలో చదివిన విద్యార్థిని విద్యార్థులకు భవిష్యత్తులో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఉన్నత ఉద్యోగాలు పొందేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని అది ఆలోచించుకొని పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలలోనే పిల్లలను చేర్పించాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ కంఠమహేశ్వర స్వామి,ఎల్లమ్మ ,వనం మైసమ్మల దేవాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట టౌన్, మే 13, మేజర్ న్యూస్ సూర్య: నర్సంపేట మండలం ఇటుకలపల్లి గ్రామంలో గౌడ సంఘ కుల దేవతలు శ్రీ కంఠమహేశ్వర స్వామి ,ఎల్లమ్మ వనం, మైసమ్మ తల్లిల ఉత్సవాలలో నర్సంపేట ఎమ్మెల్యే



దొంతి మాధవరెడ్డి పాల్గొని కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్దలు ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరు లు పాల్గొన్నారు.



## పోలీసుల నిఘా నీడలో

# ప్రపంచ సుందరీమణుల పర్యటన

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్యప్రతినిధి, మే 13, మేజర్ న్యూస్ సూర్య: పోలీసుల భారీ భద్రతల నడుమ ప్రపంచ సుందరీమణుల పర్యటన కొనసాగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వర్డల్ పోటీలకు సంబంధించి హెరిటేజ్ పర్యటనలో భాగంగా నేడు హన్మకొండ, వరంగల్ నగరాల్లో పర్యటిస్తున్న ప్రపంచ సుందరీమణుల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వేయిస్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్, హరిత కాకతీయ ప్రాంతాల్లో సుందరీమణుల భద్రత కోసం తీసుకుంటున్న భద్రత చర్యలపై పోలీస్ కమిషనర్ సెక్టార్ వారిగా ఇంచార్జ్ పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, సుందరీమణులు బస్సులో ప్రయాణించే రోడ్డు మార్గంలో ఎలాంటి సమస్యలు రాకుండా తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా జరిపారు. ముఖ్యంగా సుందరీమణుల






పర్యటనను పర్యవేక్షించడం కోసం వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న సిసి కెమెరాలతో పాటు అదనంగా మరిన్ని సిసి కెమెరాలను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్భంగా వారి భద్రత కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ వేయి మందికి పైగా పోలీసులు ఇందుకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో ముగ్గురు డిసిపిలు, ఒక అదనపు డిసిపిలు, 11ఏసిపిలు, 32మంది ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు 81,ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు 155, కానిస్టేబుళ్ళు 325, మహిళా పోలీస్ సిబ్బంది 106, హోంగారడ్స్ 210తో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ విభాగాలకు చెందిన పోలీసులను వినియోగించడం జరుగుతోందని తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన దేశంతో పాటు, తెలంగాణ కీర్తి ప్రతిష్టలు తీసుక వచ్చే రీతిలో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండంతో ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

# నేడు ఓరుగల్లుకు రానున్న ప్రపంచ సుందరీమణులు



మొదటి పేజీ తరువాయి..

కానుంది. సుందరి మనుల పర్యటనను వెయి కళ్ల తో ప్రజలు ఎదురుచూస్తున్నారు.

మైమరిపించే ఓరుగల్లు అందాలు....

ఓరుగల్లు అంటేనే తెలంగాణ సంస్క ృతి సంప్రదాయాలు.. చరిత్రకు నిలువెత్తు నిదర్శనం.. భవ్య దివ్య నవ్య నగరంగా పేరు గాంచింది. అంతేకాకుండా కాకతీయ సామ్రాజ్య రాజధాని నగరం.. రమణీయ శిల్ప సౌందర్యం.. అద్భుతమై ఆలయాలు..అలరించే రాజస కట్టడాలు వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఆలయం..ఒకటి కాదు రెండూ కాదూ..వేయి స్తంభాలతో కొలువైన కోవెల నగరం..త్రినగరిలో.. కొలువైన త్రికూటాలయం..వరంగల్ నగరానికి వన్నె తెచ్చిన కట్టడాలు అనేకం..కాకతీయ రాజుల కట్టడాలు.. నేటికీ ఆనాటి చరిత్రకు నిలువెత్తు నిలబడి ఉన్న సాక్ష్యాలు..వరంగల్ కోట కాకతీయ సామ్రాజ్య కాలంలో ఒక ఐతిహాసిక దుర్గం..కాకతీయులు అద్భుతంగా నిర్మించారు. వరంగల్ కోటలోని కీర్తి తోరణాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర చిహ్నంగా ఎంచుకుంది.. తద్వారా తెలంగాణ సాంస్క ృతిక గుర్తింపును ప్రపంచవ్యాప్తంగా చాటుతోంది.. దీంతోపాటు రామప్ప ఆలయం కాకతీయ రాజవంశం ఆధ్వర్యంలో 13వ శతాబ్దంలో అద్భుతంగా నిర్మించారు. ఈ ఆలయాన్ని కాకతీయ రాజు గణపతి దేవుని సైన్యాధ్యక్షుడైన రేచర్ల రుద్రుడు నిర్మించారు. శిల్పి రామప్ప పేరు మీదుగా ఈ ఆలయాన్ని పిలుస్తారు. ఇది ఒక అరుదైన ప్రత్యేకత. ఇంతటి ప్రఖ్యాతులు సాధించిన ఆలయాలు.. పర్యాటకంగా పేరుగాంచిన ప్రాంతాలను తనివీ తీరా పరిశీంచేందుకు ప్రపంచ సుందరీమణులు తరలిరావడం వరంగల్ గొప్ప తనం ఇట్టే తెలుస్తోంది.. ప్రపంచ సుందరీమణులు (మిస్ వరల్డ్-2025 పోటీదారులు) బుధవారం వరంగల్ జిల్లా పర్యటనకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్‌లోని పలు దర్శనీయ ప్రాంతాలను సందర్శించనున్నారు. ఇందులో భాగంగానే వరంగల్ నగర వారసత్వాన్ని, సాంస్క ృతిక సంపదను ప్రపంచానికి పరిచయం చేసే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. ఇందుకోసం పర్యాటక శాఖ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది. బుధవారం తొలుత 35 మందితో కూడిన అందాల భామల బృందం వేయిస్తంభాల ఆలయ నిర్మాణం, శిల్ప వైభవాన్ని, వరంగల్ కోటలో కాకతీయుల కీర్తి తోరణంతో పాటు శిల్పసంపదను పరిశీలిస్తుంది. కాగా, 22 మంది అందగత్తెలతో కూడిన మరో బృందం హైదరాబాద్ నుంచి నేరుగా ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి చేరుకుని... అక్కడి శిల్ప సౌందర్యాన్ని పరిశీలిస్తారు. పేరిణి నృత్య ప్రదర్శనను తిలకి స్తారు. రాత్రి హరిత హోటల్‌లో డిన్నర్ పూర్తి చేసుకుని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు. ఆయా జిల్లాల కలెక్టర్లు అందాల భామల పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. వారికి ఎక్కడా ఏలాంటి ఇబ్బందిరాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భద్రత ఏర్పాట్లు చేపడుతున్నారు. ప్రభుత్వం వీరి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నది. మిస్ వరల్డ్ పోటీల నేపథ్యంలో ప్రతి అంశంలోనూ తెలంగాణ ఖ్యాతి ప్రతిబింబించేలా అధికారుల ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. 'తెలంగాణ జరూర్ ఆనా'అనే థీమ్‌తో ప్రభుత్వం అందాల భామలు ప్రాచీన ఆలయాలు.. పర్యాటక ప్రాంతాల అందాలు తిలకించేలా ప్రణాళిక రచించింది. తద్వారా వరంగల్ ఖ్యాతి ప్రపంచానికి పరిచయం చేయనున్నారు.

చారిత్రాత్మక ఆలయం.. వేయి స్తంభాల గుడి..

వరంగల్లోని వేయి స్తంభాల గుడి, రుద్రేశ్వర స్వామి ఆలయం అని కూడా పిలువబడే ఈ చారిత్రాత్మక హిందూ దేవాలయం. తెలంగాణ రాష్ట్రంలోని హన్మకొండలో ఉంది. ఈ ఆలయం కాకతీయ వంశ రాజుల కళా నైపుణ్యానికి, శిల్పకళా చాతుర్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ ఆలయం శివుడు, విష్ణువు, సూర్యునికి అంకితం చేయబడింది. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల తాత్కాలిక జాబితాలో చేర్చబడింది. ఈ ఆలయం..ఈ గుడి క్రీ.శ. 1163లో కాకతీయ రాజు రుద్రదేవుని ఆదేశాల మేరకు నిర్మించారు. ఈ ఆలయం చాళుక్య శైలిలో నిర్మించబడింది. అయితే కాకతీయుల శిల్పకళా వైభవం దీనిలో స్పష్టంగా కనిపిస్తుంది. నక్షత్రాకార పీఠంపై నిర్మితమైన ఈ త్రికూటాలయం అద్భుతమైన వాస్తుకళను ప్రదర్శిస్తుంది. ఆలయం కళ్యాణ మంటపం.. ప్రధాన ఆలయంతో కలిపి సుమారు వేయి స్తంభాలతో నిర్మించడంతో దీనికి 'వేయి స్తంభాల గుడి' అనే పేరు వచ్చింది.2005-2006లో భారత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో కళ్యాణ మంటపం కొన్ని స్తంభాల పునర్నిర్మాణం జరిగింది. 2024లో 17 సంవత్సరాల తర్వాత కళ్యాణ మంటపం సందర్శకుల కోసం తిరిగి తెరిచారు. వేయి స్తంభాల గుడి కాకతీయ సామ్రాజ్య కళా వైభవానికి, శిల్పకళా నైపుణ్యానికి, ఇంజినీరింగ్ చాతుర్యానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది. ఈ ఆలయం తెలంగాణ సాంస్క ృతిక వారసత్వంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను, చరిత్ర పరిశోధకులను ఆకర్షిస్తోంది.

కాకతీయుల వైభవానికి నిదర్శనం.. వరంగల్ కోట..

వరంగల్ కోట కాకతీయ సామ్రాజ్యం కాలంలో నిర్మితమైన ఒక ఐతిహాసిక దుర్గం. ఈ కోట క్రీ.శ. 8వ శతాబ్దం నుండి 13వ శతాబ్దం వరకు విస్తరించిన చరిత్రను కలిగి ఉంది. కాకతీయులు (క్రీ.శ. 750-1323) ఈ కోటను నిర్మించి, తమ రాజధానిగా చేసుకున్నారు. కాకతీయులు తమ పరిపాలనలో ఈ కోటను దుర్భేద్యంగా, అద్భుత నిర్మాణాలతో తీర్చిదిద్దారు. కోటలోని మూడు వృత్తాకార పొరలు, నాలుగు భారీ రాతి ద్వారాలు (కీర్తి తోరణాలు), స్వయంభూ శివాలయం వంటివి కాకతీయుల నిర్మాణ వైభవానికి నిదర్శనం.. కాకతీయ రాజు ప్రోల రాజు ఈ కోట నిర్మాణానికి పునాది వేశారని ప్రజలు నమ్ముతారు. గణపతి దేవుడు, రుద్రమ దేవి, ప్రతాపరుద్రుడు వంటి రాజులు ఈ కోటను మరింత బలోపేతం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ కోటను ఒక ముఖ్యమైన చారిత్రక, సాంస్క ృతిక వారసత్వ స్థలంగా గుర్తించి, దాని పరిరక్షణ.. పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. కాకతీయ సాంస్క ృతిక వారసత్వాన్ని ప్రోత్సహించేందుకు కాకతీయ వైభవ సప్తాహం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది.వరంగల్ కోటలోని కాకతీయ కళా తోరణం (కీర్తి తోరణం) తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నంగా గుర్తింపు పొందింది. ఈ తోరణం కాకతీయుల నిర్మాణ కళాత్మకతకు, సాంస్క ృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. తద్వారా తెలంగాణ సాంస్క ృతిక గుర్తింపును ప్రపంచవ్యాప్తంగా చాటుతోంది.

రామప్ప ఆలయం విశిష్టత..

ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలం పలంపేట గ్రామంలో రామప్ప ఆలయం ఉంది. ఈ ఆలయం కాకతీయ రాజవంశం ఆధ్వర్యంలో 13వ శతాబ్దంలో నిర్మించారు. ఈ ఆలయాన్ని కాకతీయ రాజు గణపతి దేవుని సైన్యాధ్యక్షుడైన రేచర్ల రుద్రుడు నిర్మించారు. యునెస్కో వారసత్వ హోదా సాధించింది. ఆలయం కాకతీయ శిల్పకళా వైభవానికి చిహ్నంగా నిలుస్తుంది. దీని నిర్మాణ సాంకేతికత సౌందర్యం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని ఓ సందర్భంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఇంతటి అద్భుతమైన ఆలయాలు,, పర్యాటక ప్రాంతాల అందాలను తిలకించేందుకు ప్రపంచ అందాల భామలు తరలిరావడం చరిత్రలో కొత్త అధ్యాయనానికి నాంది పలుకుతోంది. వరంగల్ కీర్తి ప్రతిష్టలు ప్రపంచ వ్యాప్తంగా మారుమ్రోగడం జిల్లా ప్రజల అదృష్టంగా చెప్పవచ్చు. వీటన్నంటినీ తిలకించే అందాల భామలు మంత్రముగ్ధులు కావడం మాత్రం నిజం.. ప్రపంచసుందరీమణుల పర్యటనను విజయవంతం చేసేందుకు జిల్లా అధికారులు సకల ఏర్పాట్లు చేస్తుంటే.. జిల్లా ప్రజానీకం మాత్రం అందాల భామలను చేసేందుకు వేయి కళ్లతో నిరీక్షిస్తున్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

గీసుగొండ మే13 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండ గ్రామానికి చెందిన మేకల నర్సమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో మరణించారు.ఆమె అంత్యక్రియల ఖర్చుల సహాయార్థం గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ స్పందించి రూ.5వేల ఆర్థికసహాయాన్ని పంపగా అట్టి నగదును ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో సోషల్ సర్వీస్ టీం సభ్యులు మహ్మద్ సోనీ,యాదగిరి కుమారస్వామి,కోట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వెరిఫికేషన్ వేగంగా జరగాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మే 13, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం పథకం కు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక వేగంగా జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారంఇందిరమ్మ ఇల్లు,రాజీవ్ యువ వికాసం పథకం కు సంబందించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పై అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కలెక్టరెట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్ని మండలాల స్పెషల్ అధికారులతో, మున్సిపల్ కమిషనర్లతో, హౌసింగ్ పీడీ,బీసీ,ఎస్సీ సంక్షేమ అధికారులు,ఎస్సీ కార్పొరేషన్,ఎల్ డి ఎమ్, అన్ని మండలాల ఎంపీడీవోలు, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియను చేస్తున్న అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్ల కి సంబందించిన లబ్ధిదారుల వెరిఫికేషన్ మండలాల వారీగా ఎంత మేరకు జరిగిందని క్షుణ్ణం గా వివరాలు అడిగారు .అలాగే వెరిఫికేషన్ అయిన వాటిలో ఎన్ని దరఖాస్తు లను ఆన్లైన్ లో నమోదు చేసారని అడిగి త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు.రాజీవ్ యువ వికాసం పథకం కి సంబందించి ౯కలెక్టర్ మాట్లాడుతూ బీసీ, ఎస్సి, మైనారిటీ, ట్రైబల్,ఎస్సి కార్పొరేషన్ ఈ డి అధికారులతో సిబిల్ స్కోర్ వెరిఫికేషన్ వివరాలని అడిగి తెలుసుకున్నారు. యూనిట్ ల వారీగా ఉన్న లక్ష్యం కి సంబందించి వచ్చిన దరఖాస్తు లలో ఎంత మందివి సిబిల్ స్కోర్ చెక్ చేశారు, ఇంకా ఎంత మందివి చేయాలి,సిబిల్ స్కోర్ వెరిఫికేషన్ పూర్తి అయిన దరఖాస్తు లలో ఎంత మందిని అర్హులుగా గుర్తించ్చారో వెంటనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం గా పూర్తి చేసి అర్హులకి సంక్షేమ ఫలాలను అందించాలన్నారు.

# సామాజిక న్యాయం,రాజ్యాంగ పరిరక్షణే... కాంగ్రెస్ సిద్ధాంతం

### పైరవీలతో పదవులు రావు.. అర్హతలు ఉన్న వారికే పదవులు

### పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా తగిన గుర్తింపు

### రేగొండలో జరిగిన సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### అనంతరం లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



రేగొండ,మే 13, మేజర్ న్యూస్ (సూర్య) : సామాజిక న్యాయం,రాజ్యాంగ పరిరక్షణే..కాంగ్రెస్ సిద్ధాంతమని, పైరవీలతో పదవులు రావని,అర్హతలు ఉన్న వారికే పదవులు వస్తాయని, కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారందరికీ తగిన గుర్తింపు లభిస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం రేగొండ మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య అధ్యక్షతన రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల నేతలతో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సంస్థాగత ఎన్నికల జిల్లా పరిశీలకులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మాసంపెల్లి లింగాజి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయి నుండి పార్టీ నిర్మాణంలో సామాజిక న్యాయం పాటించడం ద్వారా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుద్దామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షీ నటరాజన్ అన్నారని గుర్తుచేశారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణే.. కాంగ్రెస్ సిద్ధాంతమని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ ప్రక్షాళనలో పీసీసీ పరిశీలకుల బాధ్యత అత్యంత కీలకమైందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు.పేద ప్రజలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోంది పేద, నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఈరోజు రేగొండ మండల కేంద్రంలో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం అనంతరం రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 55 మందికి సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.19,85,000 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఆపదలో సీఎం సహాయనిధి ఆపద్బాంధులా ఆదుకుంటుందని తెలిపారు. మానవతా దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలను ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ వెంట ఐత ప్రకాష్ రెడ్డి, ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి,మాసంపెల్లి లింగాజీ, కిష్టయ్య,అశోక్, వీరేందర్,నర్సయ్య అన్ని గ్రామాల ముఖ్య నేతలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందజేత



రాయపర్తి, మే 13(మేజర్ న్యూస్ సూర్య):మండలంలోని 'జెతురాం తండా బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నేతావత్ మన్సూర్ తండ్రి నేతావత్ తారచంద్ ఇటీవల అనారోగ్యం తో మరణించగమంగళవారం మృతుని కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి 50కేజీల బియ్యం నిత్యావసర వస్తువులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఆశ్రఫ్ పాషా,ఫౌండేషన్ ప్రతినిధులు ఎండీ యూసఫ్, నేతావత్ శ్రీధర్, సంతోష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

### సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ



వెంకటాపురంనూగూరు మే 13 సూర్యా మేజర్ న్యూస్ : బిజెపి ప్రభుత్వం విధానాలను వ్యతిరేకించాలని జరుగుతున్న ఈ సమ్మె ను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివఅన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) వెంకటాపురం మండల కమిటీ సమావేశం కుమ్మరి శీను అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ హాజరైన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ నియంత పాలన కు వ్యతిరేకంగా ఉద్యమించాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సకల కార్మికులు భారత దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు సన్నద్ధం అవుతున్నారని తెలిపారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నూతన కార్మిక కోడ్ ల పేరుతో నాలుగు కోడ్ లను తీసుకోవచ్చి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం, కార్మికులను టార్గెట్ చేస్తూ, కార్పొరేట్ సంస్థలకు అనుకూల నిర్ణయాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారూ. కార్మికులకు సమ్మె చేసే హక్కును, ప్రశ్నించే హక్కును, ఉద్యోగ భద్రత హక్కులను, జీతాలు పెంచుకునే హక్కులను, యూనియన్స్ పెట్టుకొనే హక్కులను అన్నివిధాలుగా కార్మికులకు తీవ్రంగా నష్ట పరిచే కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం విధానాలను వ్యతిరేకించాలని జరుగుతున్న ఈ సమ్మె ను జయప్రదం చేయాలని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న కార్మికులను ఉద్యోగస్తుల ను దోపిడీ చేస్తూ లాభాలు గడిస్తున్న కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూన్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఐక్యంగా ఉద్యమించాలని ఆయన అన్నారు కార్మికులు ఉద్యోగస్తులు చాలీచాలని వేతనాలతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నరని కార్మిక ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన తెలిపారు భారతదేశ అభివృద్ధిలో కార్మిక శ్రమ కీలకపాత్ర పోషిస్తుందని కానీ పాలకవర్గ విధానాల వల్ల శ్రమ కు తగ్గ ఫలితం లేకుండా పోయిందని ఆయన విమర్శించారూ. శ్రమకు విలువలేకుండా చేస్తున్న బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేయకుండా ఆపాలనీ పిలుపునిచ్చారు. కార్మిక వర్గ రక్షణ కోసం దేశవ్యాప్త కార్మిక సంఘాలు అన్ని ఒక్క తాటి పైకి వచ్చి పోరాటానికి సిద్ధం అవుతున్నాయని అన్నారు. కార్మిక హక్కుల రక్షణ కోసం, ప్రజా శ్రేయస్సు కోసం, ప్రజాస్వామ్య హక్కులను కాపాడటం కోసం, జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో ప్రతి ఒక్కరూ పాల్గొనేలా చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మండల కమిటీ సభ్యులు కుమ్మరి శీను కట్ల నర్సింహ చారి చిట్టెం ఆదినారాయణ కంఠం సత్యం తోట నాగేశ్వరరావు జమ్మిడి బాబురావు తదితరులు పాల్గొన్నారు

# మల్లారం ఇసుక క్వారీలో ఇష్టారాజ్యం



## వసూళ్ల హల్చల్ చేస్తున్న యజమానులు

## ఒక్కో లారీ లోడింగ్ కు రూ 2వేలు

## పైసలిస్తే నిమిషాల్లో లోడింగ్... లేకుంటే సీరియల్


## మల్లారం క్వారీలో అడ్డగోలుగా అక్రమ వసూళ్లు

మల్హార్, మే13 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని మల్లారం క్వారీలో అక్రమ వసూళ్ల బాగోతానికి అడ్డు అదుపు లేదు. ఈ ఇసుక క్వారీ పై టిజిఎండిసి అధికారుల నిర్లక్ష్యం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో క్వారీ యజమాని ఆడిందే ఆట పాడిందే పాటగా అక్రమ వసూళ్లో అందవేసిన చేయిగా మారింది. ఇక్కడ లారీ లోడింగ్ సక్రమంగా కావాలంటే రూ వెయ్యి రూపాయలు, నిమిషాల వ్యవధిలో లోడ్ కావాలంటే రూ 2 వేల నుండి 2500 వరకు క్వారీ యజమానికి కట్నం సమర్పించాల్సిందే. ఈ క్వారీలో దాదాపు రోజుకు 100 నుంచి 150 వరకు లారీల వద్ద రోజుకు 2 లక్షల రూపాయల వరకు క్వారీ యజమాని వసూళ్లు చేస్తున్నారని లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ వసూళ్ల దందా గత నెల రోజులకు పైగా జరుగుతున్న టిజిఎండిసి అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడక పోవడం గమనార్హం. ఐతే లోడింగ్ కు సిరియల్ గా వచ్చే లారీ వద్ద రూ వెయ్యి రూపాయలు వసూలు చేస్తుండగా వక్రమార్గం నుంచి నిమిషాల వ్యవధిలో లోడింగ్ చేసే లారీలు మరో క్యూ లైన్ కట్టి రూ 2500 సమర్పిస్తు లోడింగ్ చేయించుకుంటున్న లారీలు రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేయడం వల్ల ఈ రొడ్డు మార్గం ద్వారా ప్రయాణం చేసే



ప్రయాణికులు వెళ్లేందుకు మార్గం లేక గంటల తరబడి రొడ్డు పైనే తమ వాహనాలతో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటు ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. లారీలు ఇరువైపులా పార్కింగ్ చేస్తే అత్యవసర పరిస్థితుల్లో తాము గంటల తరబడి రొడ్డు పై వేచి చూడాల్సిందేనా అని క్వారీ యజమానుల పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రొడ్డు పై ప్రయాణం చేస్తూ నిత్యం నరకయాతన పడుతున్న ఇటు వైపు అధికారులు కన్నెత్తి చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామాన్య ప్రజలు అవస్థలు పడుతున్న అధికారులకు పట్టదా అంటూ పలువురు ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీహర్ష కు బర్త్ డే విషెస్ తెలిపిన టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్



గీసుగొండ మే13 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని ఊకల్ నాగేంద్ర స్వామి ఆలయ ప్రధానార్చకులు సముద్రాల సుదర్శన చార్యులు కుమారుడు శ్రీమాన్ సముద్రాల శ్రీహర్ష జన్మదినం సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వీడియో కాల్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.కాగా 8 నెలల క్రితం టిపిసిసి ప్రెసిడెంట్ గా ఎన్నికైన సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ తొలి సారిగా ఊకల్ నాగేంద్ర స్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

## పస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎల్ సి డి సి సర్వే

## ఇద్దరు అనుమానితుల గుర్తింపు





గోవిందరావుపేట మే 13 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఎల్సిడిసి సర్వే నిర్వహించారు. పస్రా వైద్యాధికారి మధు, డిపిఎమ్ ఓ సాంబయ్య తో పాటు పలువురు ఆశా వర్కర్లు సర్వేలో పాల్గొన్నారు. పలువురు రోగులను పరిశీలించిన వైద్య బృందం వీరిలో ఇద్దరు అనుమానితులను గుర్తించడం జరిగింది.

# హనుమాన్ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 13 మేజర్ న్యూస్: శ్రీరామ భక్తుడు అంజన్న ఆశీస్సులతో ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కారల్ మారక్స్ కాలనీ 25 వ వార్డులో ఎర్రం అనూష- సతీష్ కుమార్ 21 సంవత్సరాల హనుమాన్ దీక్ష



విజయవంతం సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ,బిక్ష కార్యక్రమంలో వేద పండితులు శ్రీ గోవర్ధన వెంకటాచార్యులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకోవడం ద్వారా మానవ విలువలు పెరుగుతాయని తెలిపారు. దీక్ష చేపట్టడం ద్వారా రుగ్మతలు తొలగడంతోపాటు ఎదుటివారికి సహకరించే మనస్తత్వం అలవాటు అవుతుందన్నారు. నియోజకవర్గ ప్రజల పై ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. పూజా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. హనుమాన్ దీక్ష స్వాములకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కు అనూష- సతీష్ కుమార్ కుటుంబ సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, సంస్థాగత ఎన్నికల జిల్లా పరిశీలకులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, టిపిసిసి సభ్యులు చెల్లూరి మధు, ఆర్టిఏ నెంబర్ సుంకరి రామచంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు ముత్యాల రాజయ్య, అప్పం కిషన్, అంబాల శ్రీనివాస్, యూత్ నాయకులు తోట రంజిత్, ఉడుత మహేందర్, లతోపాటు దీక్ష స్వాములు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

### పూజా కార్యక్రమానికి హాజరైన ప్రెస్ క్లబ్ సభ్యులు

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కారల్ మారక్స్ కాలనీలోని 25వ వార్డులో ఎర్రం అనూష- సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన



హనుమాన్ పూజా భిక్షా కార్యక్రమానికి జిల్లా కాకతీయ ప్రెస్ క్లబ్ సభ్యులు హాజరయ్యారు. తీర్థ ప్రసాదాలు తీసుకొని అనూష, సతీష్ కుమార్ కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సామంతుల శ్యామ్ ప్రసాద్, చెరుకు సుధాకర్, పావుశెట్టి శ్రీనివాస్, తడుక సుధాకర్, లక్ష్మారెడ్డి, తిక్క ప్రవీణ్, కడపాక రవి, శేఖర్ నాని, తోట శ్రీనివాస్, మోకిడి చిరంజీవి, చేని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక రావాణా సౌకర్యం

### అదనకు బస్సుల ఏర్పాటు

### పుష్కరాలకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుంది

### భూపాలపల్లి డిపో మేనేజర్ ఎ.ఇందు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ కాళేశ్వరం మే 13 మేజర్ న్యూస్: ఈ నెల 15 నుండి 26 వరకు కాళేశ్వరం లో జరుగనున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రత్యేక బస్సులు నడపనున్నట్టు భూపాలపల్లి డిపో మేనేజర్ ఎ.ఇందు తెలిపారు.సరస్వతీ పుష్కరాల సందర్భంగా భూపాలపల్లి బస్టాండ్ నుంచి కాళేశ్వరం వరకు రోజూ 47 రెగ్యులర్ సర్వీసులతో పాటు అదనంగా 70 ప్రత్యేక బస్సులు మొత్తం 130 ట్రిప్పులు నడపడం జరుగుతుందన్నారుబస్సు టికెట్ ధరలను ప్రకటించారు.భూపాలపల్లి, కాళేశ్వరం: ఫుల్ టికెట్ రూ120 హాఫ్ టికెట్ రూ70హన్మకొండ కాళేశ్వరం ఫుల్ టికెట్ రూ250, హాఫ్ టికెట్ రూ140 గా నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రయాణికులు ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకొని కాళేశ్వరుని దివ్య దర్శనం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు. మహాలక్ష్మి పథకం పుష్కరాలకు వర్తించనుందని తెలిపారు.

## ఘనంగా హనుమాన్ నగర సంకీర్తన



మంగపేట, మే 13, సూర్య(మేజర్ న్యూస్ ): మండలంలోని కమలా పురంలో హనుమాన్ భక్తు లు నగర సంకీర్తన మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాత ఊరు హనుమాన్ దేవాలయం నుండి సాయి శ్రీ భక్తాంజనేయ దేవాలయం వరకు చేశారు. నగర సంకీర్తనకు స్త్రీలు మంగళహారతులతో స్వాగతం పలికగా, భక్తుల జై శ్రీరామ్ అనే నినాదాలతో వీధులు మారుమోగాయి. ముందుగా ఆలయంలో అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో హనుమాన్ మాల ధరించిన హనుమాన్ భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పుష్కరాల్లో మెరుగైన వైద్య సేవలందించాలి



### భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### సిబ్బంది అంకితభావంతో పని చేయాలి



డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీంద్ర నాయక్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ కాలేశ్వరం మే 13 మేజర్ న్యూస్: పుష్కరాల్లో మెరుగైన వైద్య సేవలందించాలని భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బంది అంకితభావంతో పని చేయాలని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు. కాళేశ్వరంలో 15 నుండి ప్రారంభం కానున్న సరస్వతి పుష్కరాలను సంబంధించిన వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాట్లను మంగళవారం తనిఖీ చేశారు.ఆరోగ్య శిబిరాలు, ఉద్యోగస్తుల హాజరు, డ్యూటీ రోస్టర్,మందుల ఏర్పాట్లు పరిశీలించారు,అనంతరం ప్రోగ్రాం ఆఫీసర్లు కోర్ కమిటీ మెంబర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు పుష్కరాల సమయంలో విధిగా స్టాఫ్ అందరు ప్రజలకు అందుబాటులో ఉండి సరైన వైద్య సేవలు అందించాలని సూచించారు వీరితోపాటు డిఎం హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ పి ఓ లు డాక్టర్ శ్రీదేవి,ఉమాదేవి, సందీప్, ఎం ఓ లు పాల్గొన్నారు.

# అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ట కోసం హనుమాన్ భక్తమండలి కృషి

### డిసిసి అధ్యక్షులు పైడాగుల అశోక్ వినతి

### విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలంటూ

### తాసిల్దార్ వినతి పత్రం

### అందజేసిన హనుమాన్ స్వాములు

గోవిందరావుపేట, మే 13 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని చల్వాయి గ్రామంలో అభయాంజనేయ స్వామి భారీ విగ్రహం ఏర్పాటు కోసం హనుమాన్ భక్త మండలి విశ్వప్రయత్నం చేస్తుంది. విగ్రహ ఏర్పాటుకు స్థలం ఇన్ని రోజులు అనుకూలంగా లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కు హనుమాన్ భక్తమండలి గురుస్వామి మూల కుమారస్వామి, సురేష్ స్వామి ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన విషయాన్ని పైడాకుల అశోక్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, అదనపు కలెక్టర్ మహేందర్, తాసిల్దార్ సుజన్ కుమార్ తో ఫోన్లో మాట్లాడి హనుమాన్ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఇందులో భాగంగానే మంగళవారం హనుమాన్ భక్త మండలి బృందం అభయాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలంటూ స్థానిక తహసిల్దార్ సృజన్ కుమార్ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని ప్రజలందరూ సంతోషంగా, సుభిక్షంగా ఉండాలని ఆయురారోగ్యాలతో పాటు పంట పొలాలు రక్షణ కోసం గ్రామ పొలిమేరల రక్షణ కోసం అభయాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటు అనివార్యమని హనుమాన్ భక్త మండల సభ్యులు తెలిపారు. మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ల సహకారంతో విగ్రహ ఏర్పాటుకు ఆటంకులు తొలగిపోతాయని, జిల్లా కలెక్టర్ తో పాటు అధికారులు విగ్రహ ప్రతిష్ట ఏర్పాటుకు సహకరించాలని ఈ సందర్భంగా హనుమాన్ భక్తమండలి సభ్యుల బృందం అధికారులు వేడుకున్నారు.







# సరస్వతి పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## కలెక్టర్ రాహుల్ శర్మ

## అధికారులతో కలిసి ఏర్పాట్ల పరిశీలన



భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ కాళేశ్వరం మే 13 మేజర్ న్యూస్:సరస్వతి పుష్కరాల సందర్భంగా భక్తుల సౌకర్యాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సరస్వతి పుష్కరాల నేపథ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు చేయడంతోపాటు, అన్ని అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం రాత్రి కలెక్టర్ స్వయంగా తాత్కాలిక బస్టాండ్, సరస్వతి విగ్రహం, విఐపి ఘాట్, భక్తులు పుష్కర స్నానాలు చేసే త్రివేణి సంగమ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగిలిన అన్ని పనులను బుధవారం వరకు పూర్తి స్థాయిలో ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు.భక్తులు సురక్షితంగా స్నానాలు చేయగలిగేలా ఘాట్ వద్ద విద్యుత్ ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. స్వచ్ఛ పుష్కరాల్లో భక్తులు వినియోగించిన వ్యర్థాలను డస్ట్ ఎక్కడ పడితే అక్కడ వేయొద్దని గ్రామ పంచాయతీ సిబ్బందికి అప్పగించాలని



సూచించారు.వివిధ పనులకు ఉపయోగించిన తదుపరి మిగిలిన పనికిరాని వస్తువులను గ్రామ పంచాయతీ నిర్దేశించిన ప్రాంతాల్లో వేసి పరిశుభ్రతకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ వీరభద్రయ్య, భూపాలపల్లి ఆర్డిఓ రవి, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా సొసైటీ ఇసుక క్వారీ నిర్వహణ

## భారీ యంత్రాలతో రాత్రి పగలు తవ్వకాలు

## ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన

## వెంటనే రద్దు చేయాలని

## సమ్మక్క-సారక్క గిరిజన సొసైటీ డిమాండ్



మంగపేట, మే 13, సూర్య(మేజర్ న్యూస్):శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీకి ఇసుక క్వారీ కేటాయించడం చట్ట విరుద్ధంమని పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు సోసైటీ సంఘం సభ్యులు అన్నారు. మంగపేట మండలంలోని వాడగూడెం శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీకి ఇసుక క్వారీ దగ్గర మంగళవారం సమ్మక్క సారక్క ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు సోసైటీ సంఘం సభ్యులు నీరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతు గత మూడు సంవత్సరాల నుండి క్వారీ పర్మిషన్ జాయింట్ సర్వే జరిపించి అన్ని అనుమతులు పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు సంఘం ద్వారా పొంది ఉన్నాకానీ దానికి విరుద్ధంగా వాడగూడెం 4, వాడ గూడెం 5 ఇసుక క్వారీలకు గ్రామసభ నిర్వహించి శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీకి ఆమోదం తెలిపారని, సమ్మక్క సారక్క సొ సైటీ జాయింట్ సర్వే చేసినప్పుడు శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీలేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీ అనేది లేదు శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీ 23 మంది సభ్యులతో యాక్ట్ 1995 చట్టం ప్రకారం జూ న్ 7 2023లో స్థా పించడం జరగిందని అన్నారు. పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టి ఇసుక క్వారీ 2010 న స్థాపించి 110 సభ్యులతో అప్పటి నుండి ఇప్పటి వరకు ఆడిటింగ్ చేసుకొంటు వస్తున్నామని తెలియజేశారు. గ్రామ సభలో అధికారుల వైఫల్యం మరియు రాజకీయ నాయకుల అండదండలతో తమ సొసైటీకి గుర్తింపు లేదని తప్పుడు ప్రచారం చేసి గ్రామ సభలో పాల్గొనకుండా చేశారని అన్నారు. తమకు అన్యాయం జరిగిందని హైకోర్టును ఆశ్రయించగా కోర్టు మ్యాక్స్ సొసైటీని రద్దు పరచి ఇసుక క్వారీ తవ్వకాలను ఆపివేయాలని రిట్ పిటిషన్ ద్వారా అన్ని శాఖలకు కోర్టు ద్వారా నోటీసులు వచ్చినా కూడా తవ్వకాలు మాత్రం ఆపడం లేదని అన్నారు. గిరిజనులకు ఉపాధి కోసం సొసైటీల ద్వారా ఇసుక క్వారీలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన నిబంధనలకు విరుద్ధంగా భారీ యంత్రాలతో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక త్రవ్వకాలు జరుపుతున్నారని మండిపడ్డారు. దీనివల్ల గిరిజనులకు ఉపాధి కోల్పో యి కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ములుగు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్య క్రమంలో సమ్మక్క సారక్క ఇసుక క్వారీ సొసైటీ అధ్యక్షులు అధ్యక్షులు వాసం మల్లయ్య,ఉపాధ్య క్షులు పోలబోయిన రవరాజు, మాజీ ఉపాధ్యక్షులు వాసం బుచ్చయ్య,మడి సతీష్,రాధాకృష్ణ, వాసం జమున,కల్తీ లక్ష్మి,వాసం లక్ష్మి, వాసం రజిత,మల్లి కార్జున్,నరసయ్య లక్ష్మి, పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలు జరిగేలా చూడాలి

**- ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి**

**- తొర్రురు డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్ వో డా.సుధీర్ రెడ్డి**



మరిపెడ,మే 13,మేజర్ న్యూస్(సూర్య):ప్రతి గర్భిణీ ప్రభుత్వం దవాఖానాలో మొదటి మూడు నెలలో నమోదు అయ్యే విధంగా చూడాలని,ప్రభుత్వ దవాఖాన ప్రసవాలు జరిగే చూడాలని తొర్రురు డివిజన్ డీప్యూటీ డీఎంహెచ్వో డా.సుధీర్ రెడ్డి సూచించారు.మంగళవారం ఆయన మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ వో మాట్లాడుతూ ప్రతి బుధవారం, శనివారంలలో జరిగే పిల్లలకు ఇచ్చే వాక్సిన్ క్రమం తప్ప కుండా ఇచ్చి ప్రతిది ఆన్లైన్ అయ్యేల చూడాలన్నారు. టీబి జబ్బు ఉన్నవారిని గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు.ఆసంక్రిమిక వ్యాధులైన బిపి,షుగర్ ఉన్నవారికి మందులు అందజేయాలన్నారు. తెలంగాణ డైగ్నోస్టిక్ కి క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలన్నారు.అదే విధంగా ప్రతి మంగళవారం, శుక్రవారం నాడు డ్రై డే పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి నాయక్,డీప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనకర్ రెడ్డి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విద్యాసాగర్,పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ,సూపర్ వైజర్ ఆచార్యులు,సుదర్శన్,లక్ష్మి, మాధవి,అనిత,నర్సింగ్ ఆఫీసర్స్ పద్మ,స్వర్ణ,హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందించిన తెలంగాణ ఉద్యమకారులు



పాలకుర్తి మే 13 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 25 న పాలకుర్తి లో జరగబోయే నియోజకవర్గ ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయాలని ఉద్యమకారులు కోరుతూ మంగళవారం పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆహ్వాన పత్రిక అందజేసి సదస్సుకు రావాలవి ఆహ్వానించారు.ఆహ్వానించిన వారిలో పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు మూల ప్రభాకర్ గౌడ్,జనగామ జిల్లా కన్వీనర్ పోలాస సోమయ్య,పాలకుర్తి మండల అధ్యక్షులు సింగ మహేందర్ రాజు,మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా రవి, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు సింగరపు దీపక్, గజ్జి సంతోష్ కుమార్, మూల వెంకటేశ్వర్లు గౌడ్,అన్వేష్,కొత్త కొండ వాసు, నిరంజన్ రెడ్డి, రేపాల అశోక్, గొట్టిముక్కల సుధాకర్ రెడ్డి, గుగ్గిళ్ళ ఎల్లయ్య, నక్క లింగయ్య యాదవ్ నిరంజన్ రెడ్డి, ఎడవల్లి దండయ్య తదితరులు ఉన్నారు.

# భట్టికి స్వాగతం పలికిన విప్



**- త్వరితగతిన పనులు పూర్తి చేయాలి**

**- వరద నష్టం పనులపై టెండర్ కాల్ చేయండి..**

**- రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**- మరిపెడలో కాసేపు సేదతీరిన ఉపముఖ్యమంత్రి**

మరిపెడ,మే 13,మేజర్ న్యూస్(సూర్య):గతేడాది వచ్చిన వరదల్లో ధ్వంసమైన వాటికి సంబంధించిన మరమ్మతు పనులకు టెండర్లు కాల్ చేయాలని,త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూడాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం,ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైయ్యేందుకు వెళ్తూ 'భట్టి' మరిపెడ మండలంలోని అతిథిగృహంలో కాసేపు సేదతీరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ డిప్యూటీ సీఎంను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.అనంతరం నియోజకవర్గంలో గతేడాది వరద భీభత్సం వల్ల కలిగిన నష్టాన్ని విప్,ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారు. వెంటనే ధ్వంసమైన రోడ్లు, చెరువులు,చెక్ డ్యాములు మరమ్మతులకు టెండర్లు కాల్ చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మరమ్మతు పనులు అధికారులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఉపముఖ్యమంత్రికి స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, మూడు మండలాల ఇంచార్జీ కాలం రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,నాయకులు షేక్ అఫ్జల్,వీసారపు శ్రీపాల్ రెడ్డి, బోర గంగయ్య,గండి వీరభద్రం,కొండం దశరథం, గుండగాని వెంకన్న, రవికాంత్,యాకుబ్ పాషా, వల్లపు కొండయ్య,లింగయ్య, సోమ చంద్రయ్య,జాటోతు సురేష్,వాంకుడోత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక కవి మాన్యపు భుజేందర్ కు కవి రత్న అవార్డు జాతీయ ప్రతిభా పురస్కారం!



**పాలకుర్తి మండలం బమ్మెర గ్రామ వాసికి అరుదైన గౌరవం**

పాలకుర్తి మే 13 మేజర్ న్యూస్ (సూర్య) ఈ నెల10,11 తేదీలలో ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు పట్టణంలో అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు, సాహితీ పట్టాభిషేక మహొత్సవాలు ఘనంగా రెండు రోజులపాటు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి రావలసిందిగా శ్రీశ్రీ కళావేదిక నిర్వాహకులు బుజేంధర్ కు ఆహ్వానం పంపగా జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామం నుండి కవి, కళాకారుడు పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షులు మాన్యపు భుజేందర్ ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలలో పాల్గొని శ్రీశ్రీ జోహార్లు అందుకో అనే శీర్షికతో కవితా గానం చేశారు. బుజందర్ తెలుగు భాష, తెలుగు సాహిత్యం, తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం, తెలుగు సంప్రదాయాలు, తెలుగు కళల పరిరక్షణకు మరియు అభివృద్ధికి సామాజిక సేవ సాహిత్య రంగానికి చేస్తున్న సేవలను గుర్తించి కవిరత్న జాతీయ అవార్డును శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్, భాజపా ఆంధ్ర ప్రదేశ్ అధికార ప్రతినిధి హారిక, శ్రీశ్రీ కళావేదిక జాతీయ సమన్వయకర్త శ్రీమతి కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరి భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి టి పార్థసారథి, జాతీయ ఉపాధ్యక్షురాలు చిట్టే లలిత, చేతుల మీదుగా కవి రత్న అవార్డు జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. జాతీయ ప్రతిభా పురస్కారం కవి రత్న అవార్డు అందుకున్న భుజంధర్ ను జనగామ జిల్లాలోని కవులు కళాకారులు సాహిత్య అభిమానులు బమ్మెర గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాన్యపు భుజేందర్ చేస్తున్న సామాజిక సేవా, సాహిత్య సేవను గుర్తించి కవి రత్న అవార్డును జాతీయ ప్రతిభా పురస్కారం ను అందజేసిన శ్రీశ్రీ కళావేదిక నిర్వాహకులకు భుజేందర్ ధన్యవాదాలు తెలిపారు.

## మరిపెడ ఉన్నత పాఠశాలలో చోరీ

### - విద్యుత్ ఉపకరణలు,తరగతి గదుల తలుపులు ధ్వంసం





మరిపెడ,మే13,మేజర్ న్యూస్(సూర్య):గుర్తు తెలియని వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలలో చోరీకి పాల్పడిన ఘటన మహబూబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం రాత్రి జరిగింది.పాఠశాల ఉపాధ్యాయులు నందిగామ జనార్ధనాచారి,మెరుగు సందీప్ లు తెలిపిన వివరాల ప్రకారం..పాఠశాలలో సమ్మర్ క్యాంప్ కొనసాగుతున్న క్రమంలో మంగళవారం ఉదయం పాఠశాలకు వచ్చి చూడగా పాఠశాల వెనుక నుండి కిటికీ ఊచలు వంచి ఉన్నాయి.తరగతి గదిలోకి వెళ్లి చూడగా గుర్తు తెలియని దుండగులు ఫ్యాన్లను ఎత్తుకెళ్లడంతో పాటు విద్యుత్ ఉపకరణాలను ధ్వంసం చేశారు.అదేవిధంగా రెండు తరగతి గదుల తలుపులు ధ్వంసం చేసి గదిలోని డ్యూయల్ బేంచీలను నిలబెట్టి మిగిలిన ఫ్లాన్లను ఎత్తుకెళ్లడానికి విఫల యత్నం చేశారు.ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. కాగా గతంలో ఇదేవిధంగా గుర్తుతెలియని వ్యక్తులు పాఠశాలలో చోరీకి పాల్పడినట్లు తెలిపారు. పాఠశాల గ్రామానికి దూరంగా,వెనుక వైపు ఖాళీప్రదేశం ఉండటం, జనావాసాలు లేకపోవడం వలన ఈవిధంగా చోరీలు జరుగుతుందని ఫిర్యాదులో వారు పేర్కొన్నారు.

### హెచ్ డబ్ల్యు ఓ గా ఎంపికైన సిద్ధబోయిన చందన.




కొత్తగూడ మే 13 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సిద్ధబోయిన బిక్షం(ప్రభుత్వ,ఉపాధ్యాయుడు) ఆదివాసి టీచర్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు) ప్రథమ కూతురు సిద్ధబోయిన చందనకు భద్రాది జిల్లాలోని గుండాల మండలం లో గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహ అధికారిగా నేడు ఐటిడిఏ పిఓ భద్రాచలం, డిడి భద్రాచలం చేతుల మీదిగా నియామక పత్రాన్ని అందజేశారు.హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా నియమితురాలైన చందన పట్ల మండలంలోని గిరిజన సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లాలో ఉపాధ్యాయులందరికీ ఐదు రోజుల పాటు నైపుణ్య శిక్షణ







### ఈ నెల 17 వరకు కొనసాగింపు
### మూడు స్కూళ్లలో శిక్షణ తరగతులకు ఏర్పాట్లు
### ఐదు అంశాలపై శిక్షణ

మహబూబాబాద్ మే 13 మేజర్ న్యూస్ (సూర్య)పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి, తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, కే. జి. బి. వి., ఆదర్శ పాఠశాలాల ఉపాధ్యాయులకు 13 మే 2025 రోజున మూడు శిక్షణా కేంద్రాలలో శిక్షణ కార్యక్రమం ప్రారంభించబడినదని జిల్లా విద్యా శాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలని, వచ్చే విద్యా సంవత్సరంలో బోధనలలో మెలకువలు పాటిస్తూ విద్యార్థులకు అభ్యసన పట్ల ఆసక్తి కలిగించాలని, ప్రభుత్వ బడుల బలోపేతానికి ఉపాధ్యాయులందరూ కృషి చేయాలన్నారు.

ఈ శిక్షణ శిబిరాల కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అజాద్ చంద్రశేఖర్, అసిస్టెంట్ స్టాటికల్ కోఆర్డినేటర్ సంతోష్, గూడూరు మండల విద్యాశాఖధికారి అధికారి రవికుమార్, డిసిఈబి అసిస్టెంట్ సెక్రటరీ, సతీష్, వివిధ సబ్జెక్టుల జిల్లా రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో కుంటుపడిన అభివృద్ధి






### గ్రామాల్లో సమస్యల తాండవం
### నెలలు గడిచిన పైసా ఇవ్వని ప్రభుత్వం
### సర్పంచ్ ఎన్నికలపై జనం ఆసక్తి

భీమదేవరపల్లి, మే 13(మేజర్ న్యూస్ సూర్య):గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం పైసా ఇవ్వకపోవడంతో ఎక్కడి అభివృద్ధి అక్కడే నిలిచిపోయింది. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీల నిర్వహణ కోసం ప్రభుత్వం ప్రతినెల పంచాయతీ ఖాతాల్లో నిధులు జమ చేసేది. గత ఏడాది ఫిబ్రవరిలో సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే నిలిచిపోయాయి. దీంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాలను స్వయం ఆర్థిక వ్యవస్థగా మలచాలన్న రాజ్యాంగ లక్ష్యం ప్రస్తుత ప్రభుత్వ కాలంలో ముందుకుపోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు కొంతకాలంగా పైసా ఇవ్వకపోవడంతో నిధుల లేమితో రోజువారి నిర్వహణ తలకు మించిన భారంగా మారుతుందని పలువురు పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలోని విద్యుత్ దీపాల ఏర్పాటు, పారిశుద్ధ్యం, మంచినీటి నిర్వహణ కోసం ఏర్పడే ఇబ్బందులను పరిష్కరించడానికి నిధులు లేకపోవడంతో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. దీంతో పంచాయతీల నిర్వహణ కష్టసాధ్యంగా మారిందని పలువురు పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు.భీమదేవరపల్లి మండలంలో ప్రత్యేక అధికారుల పాలన పడకేసింది. మండలంలోని 25 గ్రామాల్లో సమస్యల చిట్టా అంతకంతకు పేరుకుపోతోంది. గ్రామాల్లో పర్యవేక్షించాల్సిన ప్రత్యేక అధికారులు విధుల భారంతో వారానికోసారి కూడా అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో చాలా వరకు గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రత్యేక అధికారుల పాలనలో రాజకీయ జోక్యం మితిమీరింది. గ్రామాలకు మంజూరైన పనుల్లో రాజకీయ పార్టీల నాయకుల జోక్యం పెరిగింది. ఆయా పనులకు సంబంధించి ఒత్తిళ్లు తప్పకపోవడం వల్ల అధికారులు మిన్నకుండిపోతున్నారు. మరోవైపు సర్పంచ్ ఎన్నికలు రాబోతుండడంతో గ్రామాల్లో పట్టు కోసం వివిధ పార్టీల రాజకీయ నాయకులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల కోసం జనం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి





మహబూబాబాద్ మే 13 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాద్ జిల్లాలోని కేసముద్రం మండల కేంద్రంలోనీ సివిల్ సప్లై కార్మికుల ఎంఎల్ఎస్ పాయింట్ లోని సమస్యలు పరిష్కరించాలంటూ మంగళవారం మహబూబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సివిల్ సప్లై జిల్లా అసిస్టెంట్ మేనేజర్ మనోజ్ కుమార్ కు సమస్యను ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ కేసముద్రంలోని సివిల్ సప్లై హమాలీ కార్మికులకు కాంట్రాక్టర్ రావలసిన డబ్బులను తగ్గించే ప్రయత్నం చేస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నాడన్నారు. అధికారులు జోక్యం చేసుకొని వెంటనే సమస్యను పరిష్కరించాలని అన్నారు. జిల్లాలోని అన్ని ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద సమస్యలన్నిటినీ పరిష్కరించాలన్నారు. సివిల్ సప్లై హమాలీ కార్మికులకు పనిచేసే పాయింట్ల వద్ద అన్ని వసతులు కల్పించాలని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను ఆదుకొవాళ్ళన్నారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ జిల్లా అసిస్టెంట్ మేనేజర్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వడ్డెబోయిన లక్ష్మీ నరసయ్య, వంకాయలపాటి జక్కరయ్య, చొప్పరి శేఖర్, మంద భాస్కర్, పెరుగు కుమార్, వెలుగు శ్రవణ్, రాజబోయిన శ్రీను, బానోతు రాజు,ధారావత్ బిచ్చు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

### ఆర్థిక సహాయం అందజేత

### పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



దేవరుప్పుల మే 13 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని మాధపురం, కడవెండి గ్రామాలలో బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు, మండల, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ





### ఆర్థిక చేయూతనందించిన ఝాన్సీ రెడ్డి,

పెద్దవంగర, మే 13, (సూర్య న్యూస్)పెద్దవంగర మండలంలోని ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను ఝాన్సీ రెడ్డి పరామర్శించారు. మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకుడు రంగు రమేష్ ఇటీవల మరణించగా మంగళవారం పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి రమేష్ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం చిట్యాల గ్రామానికి చెందిన అనపురపు మల్లయ్య ఇటీవల మరణించినందున వారి కుటుంబ సభ్యులను మరియు పోచంపల్లి గ్రామానికి చెందిన డిష్ వెంకన్న తల్లి ఇటీవల మరణించినందున వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలుపి ఆర్థిక చేయూత అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, మాజీ ఎంపీపీ ఎర్ర సబిత, యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తల పథకంగాపేరు మార్చాలి




### మాజీ సర్పంచ్ నల్లాని నవీన్ రావ్

### రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో అవకతవకలపై నిరసన కార్యక్రమం చేపట్టినటిఆర్ఎస్ నాయకులు

నెల్లికుదురుమే13మేజర్ న్యూస్(సూర్య) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినఇందిరమ్మ ఇళ్ల పథకాన్నిఇందిరమ్మ కమిటీల పేరుతోఅవకతవకలు చేస్తూఇందిరమ్మ ఇళ్ల పథకాన్నికాంగ్రెస్ కార్యకర్తల పథకంగామారుస్తున్నారని మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ జిల్లా నాయకులునవీన్ రావ్అన్నారు. మంగళవారంమండలంలోనిమునిగల వీడు గ్రామమాజీ సర్పంచ్ నవీన్ రావుఅధ్యక్షతనకాంగ్రెస్ లో జరిగే అవకతవకలపైనిరసన వ్యక్తం చేస్తూసుమారు 150 మోటార్ సైకిల్లతో గ్రామం నుండి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికికాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు కానీ పథకాలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఆపరేషన్ సింధూర్ లోవీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ ఆత్మ శాంతి కలిగేలామౌనం పాటించి స్మరించుకున్నారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎంపీడీవోబాలరాజుకు వినతిపత్రాన్ని అందజేశారు. నవీన్ రావు మాట్లాడుతూఇందిరమ్మ ఇండ్ల పథక జాబితాలలోనిరుపేదలకు కాకుండా ఐదు ఎకరాల పైచిలుకు భూములుఉన్న,ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న వారి పేర్లను రాసారని,వారి నుంచి 50 వేల నుంచి లక్ష రూపాయల వరకుకమిషన్ తీసుకుంటున్నారనివెంటనే వారిపై విచారణ జరిపాలని,లేదంటే ఈ పథకానికి కాంగ్రెస్ కార్యకర్తల పథకం అని పేరు మార్చాలని అన్నారు. మునిగలవీడు గ్రామంలో రి సర్వే చేసి అర్హులైన నిరుపేదలకు,నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య సూర్య ప్రకాష్,యూత్ లీడర్ నల్లాని ప్రవీణ్ రావు,సహకార సంఘం సభ్యులుఉగ్గ దేవేందర్ ,మాజీ ఉపసర్పంచ్ ఇసంపెల్లిమంగయ్య, మాజీ వార్డు సభ్యులుబైస రమేష్,వర్కాపురం రమేష్,మురగుండ్లఎల్లయ్య,బొల్లికొండ యాకయ్య, యగ్యం యాకయ్య,మల్లయ్య,రాజాలు, యాకమాల్లు,లింగరాజు,బి ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పండ్లతోటల పెంపకం కొరకు దరఖాస్తుల స్వీకరణ



కమలాపూర్ మే 13 మేజర్ న్యూస్ సూర్య :- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా సన్న చిన్నకారు రైతులు పండ్ల తోటల పెంపకం కింద మామిడి, సీతాఫలము, సపోటా, ఆయిల్ ఫామ్, అల్లనేరేడు, ఆపిల్ బేర్, దానిమ్మ, మునగ, కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్ వంటి తోటల పెంపకంతో పాటుగా గట్లపై అల్లనేరేడు, కొబ్బరి, సీతాఫలం, జామ వంటి పండ్ల మొక్కలు పెంచుకోవచ్చని అందుకోసం సంబంధిత పత్రాలతో గ్రామపంచాయతీ కార్యాలయంలో కాని మండల పరిషత్ కార్యాలయంలో కాని దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో గుండె బాబు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న చిన్న సన్నకారు రైతులకు ఉపాధి హామీ కూలీలతో గుంతలు తీయించడం, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మొక్కల ఖర్చు చెల్లించడం, అంతర పంటల నిర్వహణ ఖర్చులు, ఎరువుల ఖర్చులు, ప్రతినెల నీటి నిర్వహణ ఖర్చులు కూడా చెల్లించడం జరుగుతుందన అన్నారు. ఆసక్తి కలిగిన రైతులు 20 వ తేదీలోపు గ్రామపంచాయతీ కార్యాలయంలో గాని, మండల పరిషత్ కార్యాలయంలో గాని చిన్న, సన్న కారు ధ్రువీకరణ పత్రము, పట్టా పాస్ బుక్, ఉపాధి హామీ కార్డు, గ్రామపంచాయతీ తీర్మానం, బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డ్ జత చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని రైతులను కోరారు.

# దొంగతనానికి పాల్పడిన వ్యక్తులు అరెస్టు




తరిగొప్పుల మే 13 మేజర్ న్యూస్ సూర్య ఇటీవల మేకల దొంగతానాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి 60000 రూపాయలను స్వాధీనం చేసుకున్న సంఘటన తరిగొప్పుల పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రోజున చోటుచేసుకుంది.ఎస్ఐ శ్రీదేవి తెలిపిన వివరాల ప్రకారం.. మండలం లోని అబ్దుల్ నాగారం గ్రామంలో గత సంవత్సరం డిసెంబర్ నెల చివరి వారం లో నీల కనుకయ అనే వ్యక్తికి చెందిన 9 మేకలు అపహరణకు గురయ్యాయి. ఈ కేసులో గొర్లను అపహరించిన వారిలో చిల్పూర్ మండల కేంద్రానికి చెందిన గండి కోట సతీష్( 23) నల్లగొండ జిల్లాకు చెందిన రాపోలు వంశీ(19) చిలుకూరు మండలం మల్కాపూర్ గ్రామం చెందిన కుమ్మరాజుల రాకేష్ (24) ఇట్టి వారిని అరెస్టు చేసి వ విచారణ అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు

# కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు





## బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి...

## పరిశీలకులు పొట్ల నాగేశ్వరరావు, కూచన రవళి రెడ్డి..

కేసముద్రం, మే 13 ,మేజర్ న్యూస్ (సూర్య): కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు లభిస్తాయని మాజీ ఎమ్మెల్సీ, పరిశీలకులు పొట్ల నాగేశ్వర్ రావు,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పరిశీలకులు కూచన రవళి రెడ్డి అన్నారు.కేసముద్రం మండల కేంద్రంలో లక్ష్మీ సాయి గార్డెన్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మహబూబా బాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ, పరిశీలకులు పొట్ల నాగేశ్వర్ రావు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పరిశీలకులు కూచన రవళి రెడ్డి, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా పొట్ల నాగేశ్వర్ రావు, కూచన రవళి రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ బలపడాలంటే ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా కృషి చేయాలని,అర్హులైన నాయకులు, కార్యకర్తలకు ఖచ్చితంగా పార్టీ పదవులు వరిస్తాయని, నాయకత్వం అందరికీ అవకాశం ఇస్తుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతును పెంచాలని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ కమిటీల ఎన్నికలు పండుగ వాతావరణంలో జరుపుకోవాలని, పార్టీకి అంకితమై పూర్తిస్థాయిలో పనిచేసే ఉత్సాహవంతులైన వారు ముందుకు రావాలని వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, టీపీసీసీ మాజీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్ ,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి. ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ జడ్పీటీసీ కదిరే సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు, తోట వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ ఎండీ ఆయూబ్ ఖాన్,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రఫీ ఖాన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ వెంకన్న,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లపెల్లి మహేందర్,పార్టీ కార్యకర్తలు,మండల,జిల్లా నాయకులు, గ్రామ కమిటీల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మలకపేట భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో అన్న ప్రసాద వితరణ





పరకాల రూరల్ మే 13 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం మలక పేట భక్తాంజ నేయ స్వామి ఆలయ చైర్మన్ అంబీరు మహేందర్ ఆధ్వర్యంలో. మంగళవారం ఆలయంలో మండలంలోని మల్లక్కపేట గ్రామానికి చెందిన బొజ్జం కవిత - కిషన్ దంపతులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాల ధారణ స్వాములకు అన్న ప్రసాదం వితరణ చేశారు. దీక్షా స్వాములచే ఆలయం శ్రీరామ నామంతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ఆలయ ఈఓ వెంకటయ్య, ప్రధాన అర్చకులు కాటూరి జగన్నాధా చార్యులు, డైరెక్టర్స్ దొమ్మటి శంకరయ్య, మరియు నిట్టె బాలరాజు, బొజ్జం రాజేం దర్, నల్ల విష్ణువర్ధన్ రెడ్డి, దీక్ష స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కటాక్షపూర్ లో నీళ్లు కరెంటు కట్



ఆత్మకూరు. మే 13, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలో నీళ్లు కరెంట్ కట్ చేయించిన పంచాయతీ కార్యదర్శి గ్రామంలో గల డబుల్ బెడ్ రూమ్ లో నివాసం ఉంటున్న వారు గ్రామపంచాయతీలో నమోదు చేసుకోలేదని ఇంటి పన్నులు కట్టడం లేదని మండుటెండల్లో నీరు లేక అల్లాడిపోతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారు రెండు రోజులుగా వీధి దీపాలు కూడా కట్ చేసినట్లు కాలనీలో ఉన్న బోరు వద్ద స్టార్టర్ గ్రామపంచాయతీ సిబ్బంది తీసుకెళ్లినట్టు కాలనీవాసులు తెలిపారు

## ప్రభుత్వ నిషేధిత వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

### ఎస్సై రమేష్ బాబు

### ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన ఎస్ఐ.....



నెల్లికుదురు మే 13 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వ నిషేధిత వ్యాపారాలు చేస్తేకఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు. మంగళవారంమధ్యాహ్న సమయంలో పెట్రోలింగ్ చేస్తుండగాబీదర్ నుండి నల్ల బెల్లం పట్టికతరలిస్తున్న వాహనాన్ని ఎస్ఐ రమేష్ బాబు పట్టుకున్నారు.అనంతరం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారంప్రభుత్వ నిషేధిత నల్లబెల్లాలని తరలిస్తున్నారని వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకుకాచికల్ క్రాస్ రోడ్ వద్దబజాజ్ ఆటో ట్రాలీ మాక్స్ వాహనాన్ని తనిఖీ చేయగాముగ్గురు వ్యక్తులుభూక్య ధానియతండా కు చెందిన భూక్య వినోద్,వీరారం తండా కు చెందిన బానోతు రవి,అశోక్ లనుపట్టుకోగామహబూబాబాద్ చుట్టుపక్కల గ్రామాలకునాటు సారా తయారీకిపది బస్తాల నల్ల బెల్లం 10 బస్తాల పట్టికతరలిస్తున్నట్లు తెలిపారని అన్నారు.సుమారు 10 క్వింటాల సరుకువిలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని అన్నారు.ఇలా అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపైకేసు నమోదు చేశామని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలోపోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో ఎంఆర్ఎస్(ఏకలవ్య) విద్యార్థుల ప్రతిభ.







కొత్త గూడ,మే 13 (మేజర్ న్యూస్ ( సూర్య)కొత్తగూడ :సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) పదో తరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో కొత్తగూడ ఈఎంఆర్ ఎస్ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపల్ అజయ్ సింగ్ తెలిపారు.మంగళవారం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ సందర్భంగా కొత్తగూడ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ అజయ్ సింగ్ మాట్లాడుతూ పది పరీక్ష లలో మొత్తం 56 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 100% శాతం మార్కులు, సాధించారని అన్నారు.తెలంగాణ స్టేట్ ఈ ఎం ఆర్ ఎస్ మొదటి ర్యాంక్ ఏ. రంజిత్ 647/700 మార్కులు,92.43% శాతం)తో రాష్టము లో ప్రథమ ర్యాంకు సాధించగా,ద్వితీయ ర్యాంక్ జి. సాయి కిరణ్ 630/700 మార్కులు, 90% శాతం ఉత్తీర్ణులు కాగా ,తృతీయ ర్యాంక్ ఎస్.కిరణ్ 624/700 మార్కులకు గాను , 89.14%శాతం తో రాష్టము లో 3 వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు.అదేవిధంగా పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లలో అర్హత గల పిల్లల్ని త్వరగా చేర్పించాలని కోరారు. పాఠశాలలో అన్ని మౌలిక సౌకర్యాలు సదుపాయాలు మరియు అనుభవజ్ఞులైన శిక్షణపొందినఉపాధ్యాయులచే బలహీనమైన విద్యార్థుల కోసం అదనపు తరగతులు కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# కొత్తగూడలో హనుమాన్ భక్తుల నగర సంకీర్తన











### శోభాయాత్రలో మార్మోగిన రామనామం.

### -శ్రీరామ నామస్మరణంతో మారుమోగిన, గ్రామపురవీధులు.

కొత్తగూడ, మే 13 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రంలోని పురవీధుల్లో హనుమాన్ భక్తులు మంగళవారం రోజున ఉదయం హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో నగర సంకీర్తన హనుమాన్ స్వాములు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు ఆంజనేయ స్వామి చిత్రపటంతో తిరుగుతూ హనుమాన్ పాటలతో పాటు భజనలు కోలాటం చేస్తూ గ్రామంలోని పురవీధుల్లో తిరిగారు. కాగా ఈ నగర సంకీర్తనతో మండల కేంద్రంలోని,పురవీధులన్ని రామనామ స్మరణంతో మారు మోగాయి, గ్రామస్తులు సైతం ఈ నగర సంకీర్తన కార్యక్రమంలో పాల్గొని ఆంజనేయస్వామి ఆశీర్వచనాలను పొందడంతో పాటు స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం హనుమాన్ భక్తులు ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు, భక్తులు, గ్రామస్థులు అధిక పాల్గొన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, గూడూరు దుర్గాప్రసాద్ లు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో హనుమాన్ గురు స్వాములు, కన్నె స్వాములు,భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రేమ విఫలం కావడంతో యువకుడి ఆత్మహత్య



దేవరుప్పుల మే 13 మేజర్ న్యూస్ (సూర్య):ప్రేమ విఫలం కావడంతో ఓ యువకుడు మనస్థాపంతో ఫ్యాన్ తగిలించే కొండికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన దేవరుప్పుల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చౌడూర్ గ్రామానికి చెందిన పానుగంటి శివ (23) వృత్తి డ్రైవింగ్. అయితే గత కొన్ని రోజుల నుంచి ప్రేమ విఫలమైందని తీవ్ర మనస్థాపానికి గురై మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాను తగిలించే కొండికి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు స్థానికులు పిలువగా ఎంతకి తలుపు తీయకపోవడంతో కిటికిలోంచి చూడగా పానుగంటి శివ ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడు. తలుపులు పగులగొట్టి చూడగా అప్పటికే అతడు మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న దేవరుప్పుల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతుడి తండ్రి పానుగంటి ఎల్లయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## తరిగొప్పులలో నాలుగవ రోజు వేసవి శిక్షణ శిబిరం








తరిగొప్పుల మార్చ్ 13 మేజర్ న్యూస్ (సూర్య) ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియాజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరిగొప్పులలో మంగళవారం రోజున విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యంగ్ఇండియా సమ్మర్ క్యాంపు నాలుగవ రోజువినూత్నమైన కార్యక్రమాలతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బానోతు రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో అన్ని రకాల వసతులతో పాటు ఉచిత పార్టీ పుస్తకాలు, విజ్ఞాన విహారయాత్రలు,జాతీయ పండుగలు, తెలంగాణ సాంప్రదాయ పండుగలు,మూడు జతల యూనిఫామ్లు, ఐపీఎఫ్ సహకారంతో డిజిటల్ క్లాస్ తరగతి గదులు ప్రతి విద్యార్థి సర్వతోముఖాభివృద్ధిలో ప్రత్యేక శ్రద్ధ, 100% ఉత్తీర్ణతతో ప్రభుత్వ పాఠశాల విభాగంలో మండల స్థాయిలో ప్రథమ స్థానం, జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచేలా శిక్షణ ఇవ్వడం, విశాలమైన మైదానం, ఉత్తమ విద్య అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులను సమర్థవంతంగా బోధించడానికి మరియు ప్రేరేపించడానికి అవసరమైన విద్య, అనుభవం, నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వ లక్షణాలను కలిగి ఉంటాయని,తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సమ్మర్ క్యాంపు విద్యార్థులలో సృజనాత్మకత, భాషా నైపుణ్యాలు ధ్యానం,కరాటే,గణిత మూలాలు,యోగ,ఇండోర్ గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొనేందుకు వేసవి శిబిరాలు దోహదం చేస్తాయని,ఒరిగామి కళ అంటే కాగితం మడతపెట్టడం ద్వారా వివిధ రకాల ఆకృతులను తయారు చేసే కళా ప్రక్రియ.ఒరిగామి కళలో, ఒక చతురస్ర కాగితం మడతపెట్టడం ద్వారా అనేక రకాల ఆకృతులు, బొమ్మలు, మరియు ఇతర వస్తువులను సృష్టించవచ్చు.సృజనాత్మకతను పెంపొందించుటకు, శారీరక మానసిక నైపుణ్యాన్ని పెంచుటకు,ఆసక్తిని రేకెత్తించుటకు, వినోదాన్ని కలిగించడానికి ఈ ప్రక్రియ దోహదపడుతుంది. మంగళవారం రోజున పాత న్యూస్ పేపర్ ను తీసుకొని ఏడు రకాల టోపీలను విద్యార్థులతో తయారు చేయించారు.

శిబిరాన్ని వినియోగించుకుని వ్యక్తిగత నైపుణ్యాలు, క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు లక్ష్యాలను సాధించాలంటే ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ఐదు సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాలెపు విజయ,భీమ్రెడ్డి రవీందర్ రెడ్డి, నాగపురి వీరస్వామి,యాటేల్లి విక్రాంత్, సిఆర్పి తాటికొండ మహాలక్ష్మి,కన్నారపు అనూష, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నాగయ్య పల్లె చెరువులో మట్టి దొంగలు








**-అక్రమంగా మట్టి మొరం తరలింపు!**

**-మత్తడికి అడ్డుగా చెరువు కట్ట తిరిగే విధంగా అక్రమ రోడ్డు నిర్మాణం!**

**-చోద్యం చూస్తున్న రెవిన్యూ, ఇరిగేషన్,పోలీస్ అధికారులు!**

**-డిబీఎఫ్ ఆధ్వర్యంలో మట్టి దొంగలపై ఫిర్యాదు!**

**-అక్రమార్కులపై చర్య తీసుకోవాలని డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్!**

**-వెంటనే స్పందించిన అధికారులు పనులు నిలిపివేత,అక్రమ రోడ్డు నిర్మాణం తొలగింపు!**

ఆత్మకూరు మే 13 , మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని నాగయ్య పల్లె గ్రామానికి చెందిన నాగయ్య చెరువులో గత కొన్ని రోజులుగా ప్రైవేటు వ్యక్తులు మట్టి దొంగలుగా అవతారం ఎత్తి ఎలాంటి అనుమతులు లేకుండా చెరువుమట్టిని,మోరాన్ని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వారిపై చర్య తీసుకోవాలని దళిత బహుజన ప్రంట్(డిబీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు.ఈ మేరకు డిబీఎఫ్ ఆధ్వర్యంలో గత మూడు రోజుల క్రితం రెవెన్యూ, ఇరిగేషన్,పోలీస్ శాఖల అధికారులకు వినతిపత్రం సమర్పించినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో డిబీఎఫ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు నాగయ్య చెరువు వద్ద ధర్నా చేసి జెసిబీని మట్టి తవ్వకాన్ని అడ్డుకున్నారు.ఈ సందర్భంగా డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ స్థానిక తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్,ఇరిగేషన్ ఏఈ జ్యోతి రాణి లకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు.ఘటన స్థలికి చేరుకున్న తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎస్సై తిరుపతి,ఆర్ఐ జ్యోతి, ఇరిగేషన్ సిబ్బంది రాజు, రెవిన్యూ సిబ్బంది తాళ్ల రవి తదితరులు చెరువు తవ్వకపు మట్టి పనులను ఆపి వేయించారు.మత్తడికి అడ్డుగా పోసిన రోడ్డును తొలగించి అక్రమార్కులపై చర్య తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుండాల క్రాంతి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు గుండాల నగేష్,మాజీ ఉపసర్పంచ్ పోగుల సుగునాకర్, డిబీఎఫ్ నాయకులు గిన్నారపు ప్రసంగి,మాదాసి రాజు,గిన్నారపు మస్తాన్,మాదాసి సూరయ్య,మాదాసి బిక్షపతి, గుండాల లక్ష్మి,మాదాసి కొమరమ్మ,మాదాసి సరోజన తదితరులు పాల్గొన్నారు.